ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 01, ఏప్రిల్ 2023 16 పేజీలు



భద్రాచలం, ప్రభాతవార్త :

జగత్ రక్షకుడు ... ధర్మ సంస్థాపకుడు .. లోకకళ్యాణ కారకుడైన భద్రాద్రి రామయ్య పుష్కర పట్టాభిషేకం మహోత్సవం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మిథిలాస్టేడియం నందు ఏకశిల్పాకళావేదిక మండపంలో శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. దేవస్థాన ఆవరణలోని మిథిలా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలను ఆశేష భక్తజనం అత్యంత భక్తిభావంతో కన్నులారా వీక్షించి తరించారు. తెల్లవారుజామునే శ్రీస్వామి వారి ఆలయంలో అర్చకస్వాములు ఆరాధన నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు - హవనములు, 8.30 నిమిషాలకు మహా పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వస్వామి సర్వదర్శనాన్ని అందించారు.

# రారాజు మన రాముడు

**లోకకళ్యాణ కారకుడికి వైభవోపేతంగా పుష్కరపట్టాభిషేకం**

**వేడుక చూసి పులకరించి తరించిన భక్తజనం**

**పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర గవర్నర్ తమిళసై దంపతులు**

**హాజరైన గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



శ్రీస్వామి వారు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీమీద మేళతాళాలతో భక్తుల కోలాటాల నడుమ జైశ్రీరాం జై జైశ్రీరాం నామజపంతో శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా మిథిలా స్టేడియంలో ఏకశిల్ప కళ్యాణ మండపంనకు ఉదయం 9.30 గంటలను తీసుకుని వచ్చి శ్రీరామ సామ్రాజ్య పుష్కర పట్టాభిషేక మహోత్సవము తంతును ప్రారంభించారు. రామయ్య రాజదర్పంతో భక్తులకు కనువిందు చేశాడు.

2 లో..

# ధ్వజస్తంభం ధ్వంసం

**అటవీ అధికారుల దాష్టీకంపై భక్తుల ఆగ్రహం**

**రేంజ్ కార్యాలయం ముట్టడి**

**హిందు సంఘాల దెబ్బకు దిగివచ్చిన అధికారులు**

అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త

శుక్రవారం నాడు అశ్వారావుపేట అట్టుడికింది. మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలో గంగానమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠకు సిద్ధం చేసుకున్న ధ్వజస్తంభాన్ని అటవీశాఖ ధ్వంసం చేయడంతో.,అక్కడి భక్తులంతా పెద్దఎత్తున పట్టణానికి చేరుకుని ఆందోళన చేశారు. గుమ్మడవల్లి చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలతో పాటుగా, స్థానిక హిందూ సంఘాల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. తమ

2 లో..





# టెన్త్ పరీక్షలకు.. పకడ్బందీ ఏర్పాట్లు

వార్త ఇంటర్వ్యూ

**3 నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలు**

**పరీక్షకు హాజరుకానున్న 16,873 మంది విద్యార్థులు**

**జిల్లావ్యాప్తంగా 103 పరీక్షా కేంద్రాలు**

**ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు**

**ఐదు నిముషాలు ఆలస్యమైనా అనుమతి**

**ప్రభాతవార్త ప్రత్యేక ఇంటర్వ్యూలో డీఈవో సోమశేఖర శర్మ**



ఖమ్మం, మార్చి 31 ప్రభాతవార్త:

ఏప్రిల్ 3 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లావ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలనకు తావులేకుండా వివిధ శాఖల సమన్వయంతో పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా ముగించేందుకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

2లో...



# రారాజు.. మన రాముడు

(మొదటి పేజీ తరువాయి..)

రాజఠీవితో కనిపించిన రామయ్యను చూసి భక్తులు పులకించి తరించారు. వేదమంత్రాలు,శ్రీరామనామంతో భద్రాద్రి దివ్యక్షేత్రం మారుమోగింది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్షప్రయుక్త శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీసీతారామచంద్ర మహాప్రభువులవారికి పట్టాభిషేకం అంగరంగవైభవంగా నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో కళ్యాణం జరుపుకున్న వేదికపైనే,శుక్రవారం నాడు రామచంద్రమూర్తి పుష్యమి పర్వదినాన పట్టాభిషిక్తుడైయ్యాడు. శ్రీరామమహాపట్టాభిషేక వేడుకను పురస్కరించుకుని ముందుగా పవిత్ర గోదావరి జలాలను వేదమంత్రోచ్ఛారణలు,మేళతాళాలు,మంగళవాయిద్యాల నడుమ అర్చక స్వాములు ప్రధాన ఆలయానికి తీసుకొని వచ్చారు. అనంతరం ఆ పవిత్ర నది జలాలతో స్వామి వారి పాదుకలకు భద్రుని కోవెలలో ప్రత్యేక స్నపనం నిర్వహించారు. పవిత్ర నది జలాలతో ఉన్న కలశాలను శిరస్సుపై ధరించి అర్చకులు అగ్రభాగాన నడువగా,వేదపండితులు,మంగళవాయిద్యాల నడుమ పట్టాభిషేకం జరిగే మిథిలా స్టేడియంలోని ఏకశిల్పకళ్యాణమండపం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు తీసుకుని వచ్చారు. ముందుగా పుష్కరపట్టాభిషేక మహోత్సవానికి ఎటువంటి విఘ్నాలు కలుగకుండా విశ్వక్షేణపూజను నిర్వహించారు. అనంతరం పట్టాభిషేక మహోత్సవానికి ఛతుస్సముద్ర జలములు, 12 ప్రసిద్ధ నదుల తీర్ధములు, 12 పుణ్య పుష్కరిణుల తీర్ధములను తీసుకుని వచ్చి స్వామి వారి ఆభరణాలను,ఆయుధాలు,వేదికకు స్థలశుద్ధి,ద్రవ్యశుద్ధి నిమిత్తం పుణ్యాహావచనం నిర్వహించారు. ఛతుర్వేదాలను వేదపండితులు పఠించారు. ఈ మహోత్సవాలకు మరింద దివ్యత్వాన్ని కలిగించే విధముగా ఛతుర్వేదహవనములు, ఆగమోక్తములైన ఐదు విధాల ఇష్టిహోమములు, "తొమ్మిది రోజుల 108 మంది ఋత్వికులచే వివిధ పారాయణములు, 12 కుండములతో శ్రీరామాయణము సంపూర్ణమగా, శ్రీరామ షడక్షరీసంపుటితంగా, నారాయణష్టాక్షరీ మంత్రోహోమ సమన్వితంగా జరిగాయి. ఈ సందర్భంగా వేదపండితులు పట్టాభిషేకం యొక్క విశిష్ఠతను భక్తులకు వివరించారు. అనంతరం పట్టాభిషేకం వీక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. ముందుగా శ్రీస్వామి వారికి బంగారు పాదుకలు సమర్పించగా,అనంతరం విశ్వక్సేనుడు అధిపతి అయిన రాజముద్రికను సమర్పించారు. సుదర్శనుడు అధిపతి అయిన



రాజదండం,ఛామరం,ఛత్రం,ఖడ్గం,వెండి విసనకర్ర,మణిరత్న మాలిక సమర్పించి చివరిగా బంగారు కిరీటాన్ని ధరింపజేశారు. తరువాత ముత్యాల హారాన్ని సీతమ్మ వారికి సమర్పించగా,తన మెడలో ఉన్న హారాన్ని సీతమ్మవారు ఆంజనేయుడికి సమర్పించినట్లు అర్చకులు తెలియజేస్తూ పట్టాభిషేక ఘట్టాన్ని పూర్తి చేశారు. భక్తరామదాసు చేయించిన పచ్చలపతకం,శ్రీరామమాడ,చింతాకుపతకం ధరింపజేసి కుంభహారతి,నక్షత్ర హారతులను స్వామి వారికి సమర్పించి సంప్రోక్షణ గావించారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహాపుష్కరసామ్రాజ్య పట్టాభిషేకం, 60 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహాసామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించినట్లు అర్చక స్వాములు తెలిపారు.

### -రామయ్య సేవలో గవర్నర్ తమిళసై సౌందరరాజన్

తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరురాలు గవర్నర్ తమిళసై సౌందరరాజన్ శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరిగే పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవానికి హాజరయ్యారు. ముందుగా భద్రాచలం రామాయలంకు చేరుకున్నారు. గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీలు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ, అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రాలు, మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. దేవస్థానంలోకి ప్రవేశించిన గవర్నర్ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ే దపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో గల అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి,హనుమాన్‌లో దేవస్థానంలో వేదపండితులు గోత్రనామార్చన చేసి వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ శాలువాతో ఘనంగా సత్కరించి భద్రాచలం శ్రీసీతారాముల మెమోంటోను బహూకరించారు. అనంతరం మిథిలాస్టేడియంకు చేరుకుని పుష్కర పట్టాభిషేకానికి శిరస్సుపై రామయ్యకు సమర్పించే పట్టు వస్త్రాలను తీసుకువచ్చి సమర్పించారు. పట్టాభిషేక క్రతువును వీక్షించారు. ఈ మహోత్సవంలో గిరిజన, స్త్రీ శిశు శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, జిల్లా సుపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డా. వినీత్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రత్నకుమారి, ఏఎస్పీ పరితోష్ పంకజ్, రామాలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.రమాదేవీ, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఏఈఓ శ్రావణ్‌కుమార్, అర్చక స్వాములు,వేద పండితులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ధ్వజస్తంభం ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి..)

మనోభావాలను అటవీశాఖ వారు ఇలా మంటలో కలపడం హేయమైన చర్యఅంటూ వీధుల్లో ప్రదర్శన చేపట్టారు. ఖమ్మం రోడ్‌లో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గల అటవీశాఖ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. సిబ్బంది గెట్లు వేసినా ఖాతరు చేయకుండా, వాటిని తోసుకుంటూ లోపలికి వెళ్ళి.,రేంజర్ రెహమాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆలయ ప్రతిష్ఠకోసం తామంతా శ్రమపడి ధ్వజస్తంభాన్ని సమకూర్చుకుంటే, ఈ రేంజర్ తన సిబ్బందితో వచ్చి, కనీస బాధ్యత లేకుండా విచక్షణ విడిచి, ముక్కలు ముక్కలుగా నరికిపారేసి, ఆ కలపను స్వాధీనపరచుకున్నారంటూ వీరంతా ఆరోపించారు. అడవుల్ని నిలువునా నరికేస్తుంటే గుడ్లప్పడించి చేసే, ఈ అధికారులకు దేవత కోసం వినియోగించే ఈ కలపే పెద్ద అక్రమంగా కనిపించిందా ?తక్షణం ఈ రేంజర్ రెహమాన్‌ని సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేశారు. ఈ దశలో పరిస్థితి అదుపు తప్పి కాస్త ఫర్నిచర్ కూడా దెబ్బతిన్నది. ఉద్రిక్తత నేపథ్యంలో స్థానిక పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులను చాలా సేపు ప్రయత్నం తరువాత శాంతింపజేయగలిగారు. అధికారులు ఈ చర్యకు పూనుకునేముందు కనీసం గ్రామ పెద్దలకైనా చెప్పలేదంటే వీరి నియంతృత్వ ధోరణి ఏమిటో తెలిసిపోతున్నదని ఆందోళనకారులంతా ముక్తకంఠంతో నినదించారు. తమకు తక్షణ న్యాయం కావాలంటూ ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారిని గంటకు పైగా స్తంభింపచేశారు. సీనియర్ రాజకీయ ప్రముఖులు జూపల్లి.రమేష్, మండలప్రజాపరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందపాటి.రాజమోమన్‌రెడ్డి, హిందుసంఘాల నాయకులు చవ్వా.రమేష్, ముత్తా.సుమాకర్, ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి అధ్యక్షులు సీమకుర్తి.సుబ్బారావు, శీమకుర్తి. తాతాశ్రీనివాసరావు, తదితరులు పెద్దఎత్తున ఈ ఆందోళనకు నాయకత్వం వహించారు. చివరికి చర్చల ద్వారా సమస్య పరిష్కారమైంది. వారం పదిరోజుల్లో తిరిగి ధ్వజస్తంభాన్ని ఆలయానికి అందించేందుకు అటవీ అధికారులు అంగీకరించడంతో పరిస్థితి చక్కబడింది.

# టెన్త్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

టెన్త్ పరీక్షల నిర్వహణ, తీసుకుంటున్న చర్యలపై "ప్రభాతవార్త" కు జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ఎప్పుడు ప్రారంభం కానున్నాయి?

**డీఈవో:** ఏప్రిల్ 3 నుంచి 11వ తేది వరకు పరీక్షలు జరగనున్నాయి. 12, 13 తేదీలలో ఒకేషనల్ కోర్సుకు సంబంధించిన విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయి.

**ప్రభాతవార్త:** ఏ సమయంలో పరీక్షలు నిర్వహించనున్నారు?

**డీఈవో:** ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నాం 3 గంటల వరకు కొనసాగుతాయి.

**ప్రభాతవార్త:** ఆలస్యంగా ఎవరైనా విద్యార్థులు పరీక్ష రాసేందుకు వస్తే అనుమతి ఇస్తున్నారా?

**డీఈవో:** ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుంది. 5 నిముషాలు ఆలస్యంగా ఎవరైనా విద్యార్థులు పరీక్షాకేంద్రానికి వచినట్లయితే వారిని అనుమతించడం జరుగుతుంది. విద్యార్థులు ముందస్తుగానే గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళికాబద్ధంగా సిద్ధమై రావడం మంచిది. ట్రాఫిక్ సమస్య, రవాణా సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లలను గంటముందే పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఉండాలి. రిస్క్ తీసుకోవడం వలన పిల్లల భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకరోజు ముందుగానే తమ పిల్లలకు పరీక్షా కేంద్రాన్ని చూపించి ఏ రూట్‌లో వస్తే త్వరగా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తగిన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవచ్చో తెలియపర్చాలి. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల జాగ్రత్తలను స్వయంగా పర్యవేక్షించుకోవడం మంచిది.

**ప్రభాతవార్త:** ఎంతమంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు?

**డీఈవో:** జిల్లావ్యాప్తంగా 16,873 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో బాలికలు 8,113 మంది, బాలురు 8,760 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ప్రైవేట్‌గా పరీక్ష రాసే బాలికలు 163 మంది కాగా బాలురు 280 మంది ఉన్నారు. ప్రభుత్వ సెక్టారులో 10,698 మంది అదేవిధంగా ప్రైవేట్ సెక్టార్‌లో 6,175 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొత్తంగా ఈ సంవత్సరం 16,873 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీటిలో 282 ప్రభుత్వ పాఠశాలలు, 222 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ భవితవ్యాన్ని పరిక్షించుకోనున్నారు.

**ప్రభాతవార్త:** ఎన్ని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు?

డీఈవో: జిల్లాలో 103 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఎ-కేటగిరి క్రింద రెగ్యులర్ విద్యార్థులకు 64 సెంటర్లు, ప్రైవేట్ విద్యార్థులకు 2 సెంటర్లు, బి-కేటగిరి క్రింద రెగ్యులర్ విద్యార్థులకు 17 సెంటర్లు, సి-కేటగిరి క్రింద 20 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తంగా రెగ్యులర్ విద్యార్థులకు 101 సెంటర్లు, ప్రైవేట్ విద్యార్థులకు 2 సెంటర్లు కలిపి జిల్లావ్యాప్తంగా 103 సెంటర్లను నియమించడం జరిగింది.

ప్రభాతవార్త: ఈ పరీక్షలకు ఎంతమంది సిబ్బంది నియమించారు?

**డీఈవో:** పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా జరిగే ఈ పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాము. అందులో భాగంగా 103 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు మరో 105 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, 23 పేపర్ కస్టోడియన్స్, 23 జాయింట్ కస్టోడియన్స్, 16 సి సెంటర్ కస్టోడియన్స్, 6 డిస్ట్రిబ్యూషన్ రూట్ ఆఫీసర్స్, 87 మంది సిట్టింగ్ స్క్వాడ్, 2026 మంది ఇన్విజిలేటర్స్, 6 ఫ్లయ్యింగ్ స్క్వాడ్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది.

**ప్రభాతవార్త:** పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారు?

**డీఈవో:** పరీక్షా కేంద్రం వద్ద హెల్త్ డిపార్ట్‌మెంట్ సహకారంతో వైద్య సిబ్బందిని నియమించడం జరిగింది. త్రాగునీరు వసతులు అదేవిధంగా నిరంతరాయంగా పరీక్షా సమయంలో విద్యుత్ ఉండేందుకు చర్యలు తీసుకున్నాం. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటి సదుపాయం కల్పించాం. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. అదేవిధంగా ప్రతి పరీక్షా సెంటర్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**ప్రభాతవార్త:** విద్యార్థులు ఆన్‌లైన్లో డౌన్‌లోడ్ చేసిన హాల్‌టిక్కెట్లను అనుమతిస్తున్నారా?

**డీఈవో:** పాఠశాల యాజమాన్యం డౌన్‌లోడ్ చేసిన హాల్‌టిక్కెట్లు కొందరు విద్యార్థులకు ఇచ్చే క్రమంలో ఫీజుల రూపేణా బాకీ ఉంటే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది. విద్యార్థులు స్వయంగా ఆన్‌లైన్లో తమ హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షా కేంద్రానికి వచ్చినా కూడా అనుమతిస్తున్నాం. హాల్‌టిక్కెట్‌పై ఎవరి సంతకం అవసరం లేదు. విద్యార్థులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించాలి. యాజమాన్యం పెట్టే ఒత్తిడికి గురికాకుండా నెట్‌లో నుండి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ప్రభాతవార్త:** ఈ పరీక్షల నిర్వహణకు ముందస్తుగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

**డీఈవో:** ప్రశ్నాపత్రాలు నేరుగా పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ ఎస్కార్ట్ సహకారంతో ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకుంటాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు, అవకతవకలు తావులేకుండా డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను క్షేత్రస్థాయి నుంచి నియమించారు. పరీక్ష ముగిసే వరకు ఫ్లయ్యింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు నిరంతరం పనిచేస్తుంటాయి. అన్ని పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించడం జరుగుతుంది. ముందస్తుగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ దఫా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే క్రమంలో ఎటువంటి సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రికల్ వస్తువులను తీసుకు రాకూడదు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తిచేశాం. కరోనా అనంతరం జరిగే ఈ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమయ్యాం. విద్యార్థులు మంచిగా పరీక్ష రాసి ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖాధికారి ఇ. సోమశేఖరశర్మ ఆకాంక్షించారు.

# ప్రకృతి కన్నెర్ర నేల రాలిన మామిడి, దెబ్బతిన్న

## రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే



సత్తుపల్లి,మార్చి 31, ప్రభాతవార్త:

రైతే దేశానికి వెన్నుముక. రైతు లేనిదే రాజ్యం లేదు అనే నాణుడిని

ఎదో సమయంలో ప్రకృతి కన్నెర్రతో రైతులు కుదేళ్లు చేస్తుంది. ఇటీవల తుఫాఆను ప్రభావంగా కురిసిన వర్షం, గాలిదుమ్ముకు మొక్కజొన్న, వరి ఇతర కూరగాయల పంటలు దెబ్బనడంతో ఆ షాక్‌నుంచి కోలుకోక ముందే రైతులకు శుక్రవారం సాయంత్రం మరో దఫా విపరీతమైన గాలి, వర్షం ప్రభావం మూలంగా సత్తుపల్లి డివిజన్‌లో సత్తుపల్లి, కల్లూరు,పెనుబల్లి, తల్లాడ, వేంసూరు మండలాల్లో పలు గ్రామాలలోని మామిడి రైతుల ఆశలు నేలరాలగా, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది.రైతులు వేలాది రూపాయలు అప్పులు చేసి ఆరుకాలం కష్టపడి వారం పది రోజులలో మామిడి,మొక్కజొన్న పంటలు చేతికందే తరుణంలో శుక్రవారం సాయంత్రం ఒక గంటపాటు విపరతీమైన గాలి వర్షంతో పాటు ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతుల ఆశలు అడిఆశలైయ్యాయి. డివిజన్‌లో పలు గ్రామాల్లో ఈ అకాల వర్షం, గాలి దుమ్ము ప్రభావంగా ఉధ్యానవన, వ్యవసాయ పంటలు దెబ్బతిన్న వాటిని సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. శనివారం దెబ్బతిన్న పంటలను పరిశీలించనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర ఒక ప్రకటనలో తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయే విధంగా "మన ఊరు - మన బడి "

సత్తుపల్లి,మార్చి 31, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని చేపట్టి చరిత్రలో నిలిచిపోయే విధంగా శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం వేంసూరు మండలంలోని భరణిపాడు గ్రామంలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రూ 40 లక్షలతో ఆధునీకరించిన పాఠశాలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. అనంతరం



చిన్నారులతో ముచ్చటించారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే విధంగా కేసీఆర్ నాయకత్వంలో ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఈ పథకం ద్వారా వసతులు కల్పిస్తున్నారని కొనియడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు,జెడ్పిటీసి సుమలత, మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ హేమలత, జేఇ ప్రకాష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభించిన ఎంపిపి అలేఖ్య



పెనుబల్లి, మార్చి 31, ప్రభాతవార్త

మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ భూక్య పంతులీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ అంధత్వ నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకుని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య పంతులి, ఎంపిటిసి వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, కల్లూరు సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల యూత్ వింగ్ వంగా నిరంజన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోదా శ్రీనివాసరావు, మరీదు చంద్రశేఖర్, నీలాద్రి ఆలయ డైరెక్టర్ వంగా సురేష్, గోగినేని రమేష్, కిన్నెర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సభలో అంచనా బడ్జెట్ ఆమోదం

కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:



కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణంలో శుక్రవారం మహాజన సభను నిర్వహించారు. సభలో సొసైటి చైర్మెన్ తీర్థాల చిదంబరరావు, కార్యదర్శి గాదె నాగయ్యలు రైతులు,పాకవర్గ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ మహాజన సభా సమావేశంలో ఏప్రిల్ 1, 2022 నుండి మార్చి 29, 2023వరకు జమ, ఖర్చులను ఆమోదించుట, గత సంవత్సరం చేసిన పర్పతేతర వ్యాపారం, 3శాతం వడ్డీ రాయితీ, 2020-21వ సంవత్సరం సభ్యుల ఖాతాకు జమ, అంచనా బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది.సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సంఘం అభివృద్ధికి తొడ్పడాలనికోరారు.ఈ సభలో భట్టు పెంట్యా,దాసరి వెంకటనర్సమ్మ, గాదె కృష్ణయ్య,లక్ష్మయ్య, శ్యాం పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో దిరిశాల కృష్ణారావు విజయం

తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త



అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఖమ్మం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తల్లాడ మండలం కొలకొడిమకు చెందిన దిరిశాల కృష్ణారావు 24 ఓట్లతో విజయం సాధించారు. నువ్వా.. నేనా.. అన్నట్లుగా శుక్రవారం జరిగిన ఎన్నికల్లో కృష్ణారావుకు విజయం వరించింది. కృష్ణారావు సోదరుడు దాసూరావు గతంలో కలకొడిమ సర్పంచ్‌గా పనిచేయగా ఆయన వదిన దిరిశాల ప్రమీల ప్రస్తుతం తల్లాడ జట్పీటిసిగా కొనసాగుతున్నారు. కృష్ణారావు విజయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పౌర హక్కుల అవగాహన సదస్సు



కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :

కామేపల్లి మండలంలోని సాతానిగూడెం గ్రామంలో షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఫౌర హక్కుల అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ... ఫౌర హక్కులనేవి రాజ్యాంగం ద్వారా సంక్రమించినవని వాటిఇక భంగం కలిగితే వాటికి చట్టం ద్వారా రక్షణ కల్పించబడుతుందని తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ... సమాజంలో ఉన్నటువంటి తారతమ్య బేధాలు లేకుండా సమాజంలో అందరూ ఫౌరులు కలిసిమెలసి బతకాలని కోరారు. అనంతరం గ్రామస్తులందరూ కలిసి అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎమ్మార్వో కోట రవికుమార్, ఎంపీడీవో సీలార్ సాహెబ్, గ్రామ సర్పంచ్ నాగమణి, వసతి గృహ సంక్షేమ అధికారి జే వేణులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చెన్నూరులో సిలువ మార్గ ప్రదర్శన



కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరులో సిలువ మార్గ ప్రదర్శన శుక్రవారం ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా పుర వీధులలో సిలువను మోస్తూ క్రీస్తు మరణ సమయంలో 14 సార్లు పడిన పాట్లను స్మరించుకుంటూ బైబిల్ వాక్యాలు చదువుతూ పాటలు పాడుతూ ప్రదర్శన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మత గురువులు జోజిబాబు, నరేష్, బ్రదర్ సత్యం, ఉప దేశకులు ఇజ్రాయిల్, రాంబాబు, సర్వేశ్వరరావు, సంఘ పెద్దలు, యువతీ యువకులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## జెర్మియా బాబుకు పలువురి శ్రద్ధాంజలి





కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త

కల్లూరు పట్టణం, శాంతినగర్‌కులోని ఐబిసి చర్చి పాస్టర్, ఏఐసిసి జిల్లా అధ్యక్షులు గౌడిపేరు జెర్మియాబాబు గుండె సంబంధిత సమస్యతో హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందగా, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కల్లూరులోని వారి నివాసానికి వెళ్ళి పార్ధీవదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవారం జరిగిన జెర్మియాబాబు అంతిమ యాత్రలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొని శవ పేటికను మోస్తూ, కల్లూరు మెయిన్ సెంటర్ మీదుగా స్మశాన వాటికకు చేరుకుని అంతిమ కార్యక్రమం ముగిసే వరకు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి, టిసిసి, ఎన్‌సిసి క్రైస్తవ సంఘాల నాయకులు రెవ. పి. యెనోష్‌కుమార్, ఎండి సుదర్శనం, గుర్రాల సత్యానందం, ఏ. కరుణాకర్, ధర్నాసి బాలరాజు, ఎంఎస్. కిరణ్‌కుమార్, టి. నిర్మల్‌కుమార్, టి. సంజీవరావు, దాసరి డేవిడ్‌రాజులతో పాటు ఏపి మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్‌లాల్, తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, విజయవాడ మాజీ జట్పి చైర్మన్ నల్లగట్ల సుధారాణి, కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, రై.స.స. నాయకులు డా. లక్కినేని రఘు, ఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు తదితరులు జెర్మియా బాబు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన



తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని నారాయ బంజర్‌లో రూ. 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, ఉప సర్పంచ్ గుత్తికొండ అన్నమ్మ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, పోట్రు శ్రీనివాసరావు, ఎముకపాటి అప్పారావు, మాగంటి వెంకటేశ్వర్లు, మాగంటి శ్రీను, బానోత్ నరసింహారావు, ఆదినారాయణ, కొండయ్య, కృష్ణ యాదవ్, చల్లా రామకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, బానోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య సిఫార్సుతో పెద్ద నల్లబెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కే.లక్ష్మీపురం, అచ్యుతాపురం గ్రామంలోని



రెండు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. కే.లక్ష్మీపురం గ్రామంలో సుమారు రూ.3 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను, అచ్యుతాపురం గ్రామంలో సుమారు రూ.4లక్షలతో ఈ సీసీ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, శిరపు అప్పలరెడ్డి, కంగాల వెంకటేష్, లంకా శివకుమార్, జిల్లా సోషల్‌మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, స్థానికులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లక్ష్మణ్ తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల హెచ్.ఎం.అపకా శంకర్, ఎస్ఎంసీ సభ్యుడు షేక్ హుస్సేన్ అహ్మద్ చేతులమీదుగా 17 మంది 10వ తరగతి విద్యార్థులకు సుమారు రూ.3500లు విలువ చేసే ప్యాడ్‌లు, పెన్నులు, జ్యామెట్రీ బాక్స్‌లను అందించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. త్వరలో జరిగే 10వ తరగతి పరీక్ష కేంద్రానికి విద్యార్థులు 45 నిమిషాల ముందు వెళ్ళాలని, హాల్‌టిక్కెట్లు తప్పకుండా తీసుకువెళ్ళాలని, పరీక్షల్లో ఓఎంఆర్ షీటు పూర్తి విధానం, ప్రశ్నలకు జవాబులు, క్రమ సంఖ్య వేసే విధానం, అడిషనల్ సీట్స్ క్రమపద్దతిలో పెట్టుట తదితర విషయాలను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, లక్ష్మణ్, రామకృష్ణ, సత్యనారాయణ, సునీత, రజిని, కోటేశ్వరి, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో భారీ వర్షం

**-స్థంభించిన విద్యుత్ సరఫరా ..**

**అంధకారంలో పలు కాలనీలు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శుక్రవారం అకస్మాత్తుగా పిడుగులతో కూడిన గాలి వాన భీభత్సం సృష్టిచింది. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ గడియలు ముగిసిన తరువాత వర్షపు చిరుజల్లులు పడడం ఆనవాయితీగా వస్తున్న తంతు కానీ గురువారం ఎటువంటి వాతావరణంలో మార్పులు కనపడడం లేదు. కానీ పట్టాభిషేకం గడియలు ముగిసి తరువాత



సాయంత్రం సుమారు 5 గంటలకు అకస్మాత్తుగా ఈదురుగాలులు, ఉరుములతో కూడిన భారీవర్షం సంబవించింది. గాలి వాన భీభత్సానికి రహదారిపై అనేక చోట్ల భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల విద్యుత్ స్థంబాలు నేలకొరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



విద్యుత్ శాఖ హుటాహుటిన విద్యుత్ పునఃరుద్ధరణకు చర్యలు చేపట్టారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన ఇండస్ట్రీరియల్ వంటి ప్రాంతాలలో సరైన డ్రైనేజీ వసతులు లేక వర్షపు నీరు ఇండ్లలోకి చేరి అనేక మంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న అనుబంధ దేవాలయమైన శ్రీశ్రీశ్రీయోగనందలక్ష్మీనరసింహా ఆలయ ధ్వజస్థంభంపై పిడుగు పడడంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. అదేవిధంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఆహ్వాన ఆర్చీలు నేలమట్టం అయ్యాయి. ఆ సమయంలో స్వాగత ద్వారంలో సమీపంలో ప్రజలెవ్వరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. రోడ్డుపై అడ్డంగా కూలిన స్వాగత ద్వారంలను తొలగించి వాహనదారులకు రవాణా సౌకర్యం కల్పించాల్సిన అధికారులు ఎవ్వరూ జాడ లేకపోవడంతో స్వచ్ఛందంగా



ప్రజలే వాటిని తొలగించి రహదారులు శుభ్రం చేశారు.

## బీ గ్రేడ్‌ను సొంతం చేసుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీ++ గ్రేడును సమిష్టి కృషితో సొంతం చేసుకుంది. గతంలో ఉన్న గ్రేడ్ కంటే రెండు గ్రేడ్లు ఎక్కువ సొంతం చేసుకుని ఏజెన్సీ ఏరియాలోని అతిపెద్ద కళాశాలగా బీ++ గ్రేడ్ పొందడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానాచార్యులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాలుపంచుకున్నారు. ఈ గ్రేడ్ సాధించుటలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మెటల్, జాయింట్ డైరెక్టర్లు బి.రాజేంద్ర సింగ్, జి.యాదగిరి, అకాడమిక్ గైడెన్స్ అధికారి డి.తిరువెంగళ చారి ఎంతో ప్రోత్సహించారని కళాశాల ప్రధానాచార్యులు డి.భద్రయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గ్రేడ్ సాధించుటకు కళాశాల అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థుల సంఘం, కళాశాలలో పనిచేసిన పూర్వ ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, పుర ప్రముఖులు, ఐటిసి పీఎస్‌పీడీ సారపాక యాజమాన్యం వారి ఆర్థిక తోడ్పాటు ఎంతగానో కృషి చేసిందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అదుపుతప్పి బైక్ బోల్తా

**-యువకుడికి గాయాలు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారం గేటు దాటిన తరువాత గోదారమ్మ క్యాంపు వద్ద ట్రాఫిక్ కంట్రోల్ కోసం చేసిన బారికేట్లను పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం ప్రమాదవశాత్తు బ్యారీకేటును ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామాపురం గ్రామానికి చెందిన నవీన్ తలకు బలమైన గాయమై జీవచ్ఛమలా పడిపోయి ఉన్న అతడిని స్థానికులు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కంచర్ల గోపన్న సేవా సమితి యొక్క సేవానిరతి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి పుష్కర మహాపట్టాభిషేకం సందర్భంగా కంచర్ల గోపన్న సేవా సమితి వారి ఆధ్వర్యంలో కళ్యాణ మండపం రోడ్డు నందు, అభయాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద ఎనిమిది వందల మందికి దద్ధోజనం ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల గోపన్న సేవా సమితి వ్యవస్థాపక అధన్యక్షులు విజయగోపాల్, సభ్యులు రామకృష్ణ, సంతోష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షుడిగా దేవదానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భద్రాచలం న్యాయవాదుల సంఘానికి జరిగిన ఎన్నికల్లో 6 ఓట్ల మెజార్టీతో కోట దేవదానం విజయం సాధించినట్లు భద్రాచలం అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల అధికారి కె.విద్యాసాగర్, అంబేద్కర్‌లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి అడ్వకేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ఎన్నిక కోసం జరిపిన ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా కోట దేవదానం, వైస్ ప్రెసిడెంట్‌గా పులుసు తరణి, జనరల్ సెక్రటరీగా కె.నవీన్, జాయింట్ సెక్రటరీగా నర్మద, కోశాధికారిగా సాధన, పల్లి సతీష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్‌గా తిరుమలరావు, ఎన్నికయ్యారన్నారు. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఎన్నికల్లో కోట దేవదానంకు 37, చైతన్యకు 31, జయరాజ్‌కు 18 ఓట్లు పడగా దేవదానం ప్రెసిడెంట్‌గా 6 ఓట్ల మెజారిటీతో అధ్యక్ష పదవికి ఎన్నికయ్యారన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దేవదానంకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



# అన్నదాతల్లో గందరగోళం- కొలిక్కిరాని లెక్కలు

## -పంటలు నమోదు చేసుకోకుంటే పరిహారం రానట్లేనా..?- రోజులు గడుస్తున్నా... తేలని వైనం -పరిహారం కోసం రైతుల ఎదురుచూపులు...!-సీఎం హామీ కార్యరూపం దాల్చేదెన్నడు...?

**చింతకాని, మార్చి 31, ప్రభాతవార్త :** "దేవుడు కరుణించిన పూజారి కరుణించలేదు" అన్నట్లు ఉంది. వ్యవసాయ అధికారల తీరు... సాక్షాత్తు ముఖ్యమంత్రి క్షేత్రస్ధాయిలో పర్యటించి అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్ట పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. సీఎం హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా దానికి ఇంకా కార్యరూపం దాల్చలేదనే చెప్పుకోవాలి. ఇటీవలే బోనకల్ మండల పరిధిలోని రావినూతల, గార్లపాడు గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ 2రోజుల్లో పూర్తి నివేదిక



తయారు చేసి వెంటనే రైతులకు ఎకరానిఇక రూ. 10వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. కానీ కేసీఆర్ పర్యటన ముగిసి రోజులు గడుస్తున్నా ఇంత వరకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్ధాయి పరిశీలనకు రాకపోవడం గమనార్హం. దీంతో బాధిత రైతులు తమకు పంట నష్టం పరిహారం అందుతుందా...? లేదా...? అనే అయోమయంలో పడ్డారు. వాస్తవానికి రబీ అయిన ఖరీప్ అయినా... వ్యవసాయ సీజన్ ప్రారంబించే ముందు ప్రతి సీజన్‌లో మండల వ్యవసాయ అధికారులు పంట వివరాలను నమోదు చేసుకుని వాటిని ఆన్‌లైన్‌లో పొంది పరుచుకోవాలి.. కానీ బోనకల్, చింతకాని,



ముదిగొండ పలు మండలాల్లో పంటల వివరాలు నమోదు కొంత మేరకే చేశారని, వేసిన పంటల నమోదు చేయకుండా ఉన్నారని, గ్రామాల్లో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇప్పుడు ఏ పంట ఎంత మొత్తం నష్టపోయిందో అంచనా వేయడానికి మండల వ్యవసాయ అదికారులు తలమునకలౌతున్నారని, దాని వలనే సర్వే చేయడంలో జాప్యం జరుగుతుందని, పనులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో క్రాప్ట్ బుకింగ్ చేసుకోకుండా ఎన్నో ఎకరాలు ఉన్నాయని, అలా క్రాప్ట్ బుకింగ్ కాకపోతే వాళ్ళకు నష్టపరిహారం గానట్లేనని కొందరు అధికారులు రైతులతో చెప్పటం వలన రైతులు ఆవేదనకు గురౌతున్నామన్నారు. దీని బట్టి చూస్తే గోదావరి పరివాహాక ప్రాంత ప్రజల పరిస్దితే మాకు వస్తుందా అని ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా సంబందిత వ్యవసాయ అధికారులకు పంట నష్టపరిహారం కోసం రైతులు వెళ్తే క్రాప్ట్ బుక్ చేసుకున్న వాళ్ళకి మాత్రమే పంట నష్టపరిహారం అందుతుందని వ్యవసాయ శాఖ అధికారులు మాటలు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంనది పలు రైతులు తెలిపారు. పల్లెల్లో నిత్యం రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ ఏఏ రైతులు ఏఏ పంటలు వేశారు. పంటలను క్షేత్రస్ధాయిలో అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి... కాని దీనికి



విరుద్దంగా ఆనాడు పంటలు నమోదు చేసుకోకపోవడం వలన పరిస్దితి ఈ స్దితికి వచ్చిందని వారు అంటున్నారు. బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలలోఎక్కువ శాతం మొక్కజొన్న పంట దెబ్బతినడంతో వేల ఎకరాల్లో క్రాప్ట్ బుక్ చేయకుండా ఉండటంతో వాటికి నష్టపోయారు. అందుతుందో లేదో తెలియని గందరగోళంలో అన్నదాతలు ఉన్నారు. ఏది ఏమైనా దెబ్బతిన్న మొక్కజొన్న పంటలకు మొత్తానికి నష్టపరిహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## అంధత్వ నివారణకు కంటి వెలుగు దోహదం

### జిల్లా అదనపు వైద్యాధికారి డా॥ రాంబాబు



**కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :** దృష్టిలోపంను నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, 18సంవత్సరాలు నిండిన త్రపి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డా।7 బి రాంబాబు శుక్రవారం కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి (ఊటవాగు) ఆదివాసి గుత్తికోయలగూడెంను వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా వారి కొరకు ప్రత్యేక కంటి వెలుగు వైద్య శిభిరంను ఏర్పాటు చేసి వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా డా॥ రాంబాబు మాట్లాడుతూ.... సంపూర్ణ అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా॥ ఎన్ చందన, హెచ్ఈవో బి దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం రాజు, డీపీఎంవో బి కృష్ణ, హెచ్‌వి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో ఆంబోతుకు అచ్చు

**కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం ముచ్చర్లలో ఆంబోతుకు అచ్చు వేసి కార్యక్రమాఇన్న వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య శుక్రవారం నిర్వహించారు. దీంతో గ్రామం మొత్తం శోభాయమానంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె లూసి, గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతల దాడి అమానుషం



**కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ... గురువారం రాత్రి పండితాపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకల్లో శ్రీరాముడి శోభాయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలపై స్దానిక పోలీసుల సమక్షంలోనే ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మరికొంతమంది కార్యకర్తలపై రాళ్ళు రువ్వడంతో భయంతో కొంతమంది పారిపోగా సంఘటన స్ధలంలో మిగిలిన వారిని కర్రలు, ఇనుప రాడ్లతో, కాంగ్రెస్ కార్యకర్తలైన మొగిలి శ్రీను, బత్తుల నాగరాజు మరికొందరిపై దాడి చేయడం వలన తలకాయలు పగిలి విపరీతమైన రక్తస్రావం జరగగా, చావు బ్రతుకుల మధ్య ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ సంఘటనలపై బీఆర్ఎస్ నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. వారిపై పోలీసులు ఆత్మాయత్నం కేసు నమోదు చేసి మరలా ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దాడికి బీఆర్ఎస్ నాయకులే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. అనంతరం ఖమ్మం ప్రభ/త్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించి, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రధేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాధ్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, మాలోతు బావుసింగ్, సురేష్, సపవట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక నిధులతో ప్రజలకు సౌకర్యాలు కల్పన




**బోనకల్, మార్చి 31, ప్రభాతవార్త :** బోనకల్ మండల కేంద్రంలోని ఆర్‌వోబి బ్రిడ్జి కింద ఉన్న బడ్డీలను తొలగించి బ్రిడ్జి కింద బస్టాండ్ టాయిలెట్స్, ఆటస్దలం,గ్రీన్‌పార్క్, వాహన పార్కింగ్‌లతో ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించారు. కానీ రోజుకొక షాపు బ్రిడ్జి కింద మళ్ళీ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే విధంగా తయారైంది. ఖమ్మం టూ విజయవాడ వెళ్ళే ప్రధాన రహదారిపై వాహనాలకు అడ్డు వస్తున్నాయి. వీటికి తోడు ఆటోలు, టూ విల్లర్స్ మళ్ళీ మొదటికి వచ్చాయి. వీటితో పాటు బ్రిడ్జికి చివరన ఉన్న ఖానా కింద బోనకల్, జగ్గయ్యపేట ఆటో యూనియన్ వారు వేరే వెహికిలెస్ ఏమి రాకుండా ఫినిషింగ్ చేసుకు న్నారు. ఇదేమిటని స్దానికులు అడిగితే స్దానిక సర్పంచ్ మమ్ములను చేసుకో మని చెప్పారని, ఆటో యూనియన్ వారు తెలిపారు. వీరు ఫినిషింగ్ వేసుకోవడంతో మండల కేంద్రంలో చర్చించుకుంటున్నారు. పొట్టకూటి కోసం చిరు వ్యాపారులు చిన్న చిన్న తోపుడు బండ్లు పెట్టుకొని జీవనం కొనసాగించుకుంటే, వారిని తొలగించే వరకు అధికారులు కంకణం కట్టు కుని తొలగించారని, ఇప్పుడు ఏకంగా ఆటో యూనియన్ వారు ఆక్రమిం చుకొని ఫినిషింగ్ వేస్తుంటే స్దానిక అధికారులు ఏం...? చేస్తున్నారని జిల్లా అధికారులు ప్రజల సౌకర్యార్ధం చేసిన సేవలను మండల అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని స్దానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బోనకల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



**బోనకల్, మార్చి 31,, ప్రభాతవార్త :** బోనకల్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్ధుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమావేశంనకు ముందుగా సరస్వతి పూజను నిర్వహించి అనంతరం 10వ తరగతి విద్యార్ధులు వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్ధులు ఇంతకాలం ఉన్నత పాఠశాలలో చదువుకున్నందకు గాను మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. శుక్రవారం నుండి పాఠశాలకు రాకుండా ఉండాలంటే ఎంతో బాధగా ఉంటుందని ఆవేదనను వెళ్ళబుచ్చారు. 9వ తరగతి విద్యార్ధులు, 10వ తరగతి విద్యార్ధులు ఒకరికొకరు బహుమతులను ప్రధానం చేసుకొని ఆనందాలను పంచుకున్నారు. అనంతరం బోనకల్ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్ధులకు అయ్యప్ప టైర్స్ నంబూరి నర్సింహారావు పరీక్ష ఫ్యాడ్స్‌లను, స్కేల్, కంపాస్ బాక్స్ శుక్రవారం అందించారు. ఈసందర్భంగా బి రత్నకుమారి, ఎస్ఎంసి చైర్మన్ గుగులోత్ నాగేశ్వరరావు, కే శ్రీనివాస్, శారద, విజయలక్ష్మి, సురేష్, శైలజ, రాఘవచార్యులు, గంటేల ఝాన్సీలు అందరూ విద్యార్ధులకు ఆశీస్సులు అందించారు. పరీక్షలు వ్రాయుటకు సూచనలిస్తూ (ఆల్ ది బెస్ట్) అభినందనలు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎవ్వరు భయపడవద్దని భాగా చదువుకొని ధైర్యంగా పరీక్షలను వ్రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్ధిని, విద్యారుర్ధులు, స్నేహితులు, తల్లిదండ్రులు, పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## నేడు జరగాల్సిన డయల్ యువర్స్ ఎస్పీ కార్యక్రమం వాయిదా

కొత్తగూడెం క్రైం ప్రభాతవార్త:

ప్రతినెల 1వ తేదీన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించడబడుతుంది. కొన్ని అనివార్య కారణాల వలన శనివారం జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగింది. తదుపరి తేదీని మరలా ప్రకటించడం జరుగుతుంది. కావున జిల్లా ప్రజలు విషయాన్ని గమనించగలరని తెలియజేశారు.

## స్నేహితుని కుటుంబానికి బాసటగా పూర్వ విద్యార్థులు

మల్హార్‌రావు, మార్చి 31, ప్రభాతవార్త

మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన సూదమల్ల రంగయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందగా తన చిన్నానాటి పదవ తరగతి 1991-92వ బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం రంగయ్య దశదిన కర్మ సందర్భంగా రంగయ్య కుటుంబాన్ని పరమార్శించి రూ.11వేలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. రంగయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. చిన్ననాటి మిత్రుడు చనిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాన్ని పూర్వ విద్యార్థులైన చిన్ననాటి మిత్రులు బాసటగా నిలవడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ వాల యాదగిరి రావు, బండారి సంపత్ కుమార్, కుక్కడపు వెంకటేశ్వర్లు, అక్కల నారాయణ, శ్రీనివాస్, బాలయ్య, గుంటకు తిరుపతి, పులి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్ల పరామర్శ

మల్హార్‌రావు, మార్చి 31, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురు బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. శుక్రవారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆకుల రవి తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రుద్రారం గ్రామ పరిధిలోని నాయక్‌పల్లి గ్రామంలో గాదే పవన్ సతీమణి శ్రావణి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని చల్లా పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో వారి వెంట యాదవ సంఘం మండల అధ్యక్షులు బొంతల రాజు యాదవ్, దుర్గం చిన్నయ్య, మల్లేష్, మేడిపల్లి సర్పంచ్ సుధాకర్, లిక్కి శ్రీనివాస్, డోలి అర్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల తాసీల్దార్‌గా సుమన్ బాధ్యతలు స్వీకరణ

చిట్యాల, మార్చి 31, ప్రభాతవార్త

చిట్యాల తాసీల్దార్‌గా బి.సుమన్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసీల్దార్ సమ్మయ్యను మొగుళ్లపల్లికి బదిలీ చేశారు. మొగుళ్లపల్లి తాసీల్దార్‌గా ఉన్న సుమన్‌ను చిట్యాలకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు తాసీల్దార్ సుమన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.




# సుజాతనగర్ మండలంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**-అంబేద్కర్ ఆశయ సాధన సమితి**

సుజాతనగర్ ప్రభాతవార్త:

ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని సుజాతనగర్ మండలంలో ఘనంగా నిర్వహించాలని కోరుతూ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో సునీల్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత సమస్త వ్యవస్థల రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని సుజాతనగర్ మండలంలో ప్రభుత్వం బాధ్యత తీసుకొని అధికారికంగా ఘనంగా నిర్వహించాలని, ప్రతి సంవత్సరం ప్రభుత్వం వారు జిల్లా ప్రధాన కేంద్రంలో కార్యక్రమానికి అవసరమైన నిధులు కేటాయించి నిర్వహిస్తున్నారని, అదే పద్ధతుల్లో మండల కేంద్రంలో కూడా నిర్వహించాలని, మండల ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను సమీకరించి జయంతి కార్యక్రమం నిర్వహించడం ద్వారా మహనీయుని గురించి తెలియని ప్రజలకు అవగాహన ఏర్పడుతుందని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలకి చేరవేసే బాధ్యత మనందరిదని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సమితి సభ్యులు కాకటి బాబు, సిరిగిరి మురళి, మురిపిటి మాధవరావు, గుండేటి రాములు, కత్తి యోగేష్, సిద్దెల నరేందర్, కత్తి వెంకన్న, గార్ల రవి, కత్తి కృష్ణ, వేల్పుల భాస్కర్, అమృత రావు, చరణ్, ఈట సాయికుమార్, దంసలపురి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# జూలూరుపాడులో గాలి దుమారంతో కూడిన భారీ వర్షం

**-కల్లాల్లో తడిసిన మిర్చి**

**-నేలకొరిగిన మొక్కజొన్న పైరు**

జూలూరుపాడు ప్రభాతవార్త:

జూలూరుపాడు మండలంలో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులు, గాలి దుమారంతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షానికి కల్లాలలో ఆరబోసిన మిర్చి పంట తడిచి మద్దయింది. పంటలను తడవకుండా కాపాడేందుకు రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల పంటలపై రైతులు ప్లాస్టిక్ పట్టాలు, తార్పాల్ కప్పారు. సాయిరాం తండాలో పలువురు రైతులకు చెందిన మొక్కజొన్న పైరు పూర్తిగా నేలకొరిగాయి. పడమటి నరసాపురం నుండి కాకర్ల వెళ్లే రహదారిపై వృక్షాలు నేలకొరిగాయి. కాలియా తండాకు చెందిన మాలోత్ బాబురావు వర్షానికి తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు ప్రక్కన నిలిపి ఉంచాడు. వాహనంపై పెద్ద చెట్టు విరిగిపడటంతో వాహనం నుజ్జునుజ్జైంది. చెట్టు విరిగి పడటంతో కాకర్లకు రవాణాలో అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగి పడటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.







# దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలి..

మొగుళ్లపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై దాడి చేసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు వంచనగిరి వీరేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలకేంద్రలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరేకుల సంక్షేమం కోసం అహర్నిషలు కష్టపడుతున్న వ్యక్తిపై అకారణంగా దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. అనంతరం ఇటీవల మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మారావును ఈసందర్భంగా ఆరేకుల సంక్షేమ సంఘం జిల్లా, మండల నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అడగాని జగన్మోహన్ రావు, రంపిస రవీందర్ రావు, లాండే శంకర్ రావు, జిల్లా నాయకులు ఖరాబు మలహార్ రావు, రక్తాన్ని గోపాలరావు, లాండే సాంభశివ రావు, లోనే శివాజీ, మండల అధ్యక్షుడు జమలాపురం లక్ష్మణ రావు, ఆరేకుల సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి, గణేస్ పల్లి సర్పంచ్ తిప్పారపు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ టౌన్, మార్చి 31 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడు కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ పెన్షనర్స డే సందర్భంగా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్వంచ శాఖ ఆధ్వర్యలో పెన్షనర్స్ భవన్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, గతంలో విశ్రాంత ఉద్యోగుల అభ్యర్ధన మేరకు కార్యాలయ భవనానికి స్థలం కేటాయించానని అన్నారు.



ఎలాంటి సమస్యలనైనా తన వద్దకు వస్తే పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పశువైద్యుడు కే.రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అద్యక్షుడు అజారయ్య, వెంకటేశ్వరరావు, చింతోజు బ్రహ్మారావు, మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరాంమూర్తి, కాల్వ ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈసారైనా పారదర్శకంగా ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

**- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పట్టణ ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియను ఈసారైనా పారదర్శంగా జరగాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా ఇళ్లు కట్టుకొని జీవిస్తున్న వారికి యాజమాన్య హక్కు కల్పించడం కోసం ఎన్ని జీవోలు తీసుకొచ్చినా పేదవాడికి ఇంటి పట్టా అందని ద్రాక్షలానే మిగిలిపోయిందని విమర్శించారు. జీవోల వల్ల అధికారులకు అధికార పార్టీ నాయకులకు కాసుల వర్షం కురిపిస్తోందని, అదే విధంగా ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి పట్టాలు చేపించుకోవడానికి తప్పా సామాన్యులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. గతంలో జరిగిన తప్పుడు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా అధికారులు గట్టి చర్యలు తీసుకొని పట్టాలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, ఆట శ్రీకాంత్, సిద్దంకి మల్లేష్, హరికృష్ణలు పాల్గొన్నారు.

# ఘనంగా గురుకుల డిగ్రీ కళాశాల 6వ వార్షికోత్సవం

*అశ్వాపురం,మార్చి31,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మిట్టగూడెంలో గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ స్వప్నకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల 6వ వార్షికోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార యక్రమానికి ముఖ్య అతిధులుగా భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ డేవిడ్‌రాజు, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్ స పాల్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే నెలకొల్పిన ఏకైక ప్రభుత్వ గురుకుల ఇంగ్లీష్ మీడియం కళాశాలయని, విద్యార్థులు కళాశాల అందిస్తోన్న ఇంగ్లీష్ మీడియం విద్యను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకసిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# మద్యం మత్తులో అన్నదమ్ములు ఘర్షణ

**-తమ్ముడు మృతి**

**-తమ్ముడు మృతి చెందాడని భయంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మృతువుతో పోరాడుతున్న అన్న**

*చంద్రుగొండ ప్రభాతవార్త:*



మద్యం మత్తులో ఇద్దరు అన్నదమ్ముల ఘర్షణలో అన్న చేతిలో తమ్ముడు మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. చంద్రుగొండ మండలం గానుపాడు గ్రామానికి చెందిన చెవుల రామారావు(35) మృతి చెందాడు. రామరావుకు భార్య మల్లేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు అన్నదమ్ములు మృతుడు



చెవుల రామారావు తన అన్న కృష్ణార్జునరావు తరచూ గొడవ పడుతూ కొట్లాడుకునే వారని, ఇది గత సంవత్సకాలం నుండి జరుగుతున్నట్లు వారి తండ్రి చెవుల నాగులు అన్నారు. గత నెల రోజుల నుండి అయితే ఇద్దరు అన్నదమ్ములు మద్యం మత్తులోనే ఉంటూ గొడవ పడుతున్నారు అన్నారు. శుక్రవారం ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరు చేను వద్ద గొడవ పడి ఇద్దరు కర్రలతో దాడి చేసుకోగా రామారావు తలకు బలమైన గాయం కావడంతో తల పగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా రామారావుని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తమ్ముడు మృతి చెందాడు అన్న వార్త తెలిసిన అన్న కృష్ణార్జునరావు భయంతో ఊరు నుండి పారిపోతూ సుజాతనగర్ మండలం రాఘువపురం, సుజాతనరగ్ గ్రామల మాధ్య పురుగుల మందు తాగి వాంతుల చేసుకొనగా కృష్ణార్జునరావుని గమనించిన పలువురు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అప్పటికే సుజాతనరగ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణార్జునరావు పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదే ఆసుపత్రిలో తమ్ముడు మృతదేహమెమో మార్చురీలో అన్న మృత్యువుతో పోరాటం కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో ప్రభుత్వ ఆసుపత్రి నిండిపోయింది. మృతుడి భార్య మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




# 21 రోజులుగా వెలగని వీధిలైట్లు

**-కొవ్వుత్తులతో చిన్నారుల నిరసన**

*ములకలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :*



ములకలపల్లి ప్రధాన రహదారిపై గత మూడు వారాలుగా వీధిలైట్లు వెలగడంలేదు. ఈ విషయాన్ని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. దీంతో మహిళలు, చిన్నారులు కలిసి శుక్రవారం రాత్రి కొవ్వుత్తులు వెలిగించి ప్రధాన రహదారిపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు రమ్య, స్వాతి, రమణ, కృష్ణవేణి, పావని, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్‌జీవో భవన నిర్మాణంకు భూమిపూజ

*కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:*



శుక్రవారం ఉదయం 8.05 నిమిషాలకు టీఎన్‌జీఓ కొత్తగూడెం భవన నిర్మాణంకు భూమిపూజ కార్యక్రమం చేయుటం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్‌జీఓ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమరానేని రామారావు, తాలూకా అధ్యక్షులు విజయలక్ష్మి, తాలూకా అధ్యక్షులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిహెచ్.రామనర్స య్య, జి.ఉష, ఎస్,ఉషారాణి, టి.శ్రీనివాస్, సునీత, జే.సోమయ్య, జానిమియ తదితరులు పాల్గొన్నారు.

# గాలివానకు నేలకొరిగిన బిఎస్ఎన్ఎల్ టవర్

**-తప్పిన పెను ప్రమాదం**

*చుంచుపల్లి ప్రభాతవార్త:*

ఒక్కసారిగా ఆకాశంలో మేఘాలు అలుముకొని వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకొని ఈదురుగాలులతో కూడిన వర్షం శుక్రవారం భీభత్స వం సృష్టించింది. ఈ గాలులతో కూడిన అకాల వర్షం మండలంలో అనేక ప్రాంతాలు, విద్యుత్ తీగలు తెగిపోవం, చెట్టు విరిగి పడిపోవడం, పెనగడప గ్రామపంచాయతీ వెనుక భాగంలో ఉన్న



బిఎస్ఎన్ఎల్ టవర్ గాలి వానకు కొబ్బరి చెట్టు మీద నుండి విరిగి నేలపై ఒరిగింది. టవరుకు ఉన్న వైర్లు కూడా తెగిపోవడంతో ఏసీడీసీ విద్యుత్ సరఫరా నిలిచి పోవటం, ఆ సమయానికి ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్.. మహ్మద్ జావెద్




ప్రభాతవార్తఖమ్మం, మార్చి 31: బీజేపీ నేతృత్వంలో ఖూనీ చేయబడుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావెద్ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ సూరత్ కోర్టులో 2021 లోనే రాహుల్‌గాంధీపై విచారణ ముగిసిందని, ఉద్దేశపూర్వకంగా మళ్లీ 2022లో పిటీషనర్ పుర్నేష్ మోదీ, రాహుల్‌గాంధీని మరల కోర్టుకు పిలిపించాలని అప్పుడున్న జడ్జీను కోరడంతో ఇన్నిసార్లు విచారణ పేరిట ఒక వ్యక్తిని పిలవడం వేధింపుల క్రిందకు వస్తుందని, అది నేరమని సదరు జడ్జి పిటీషనర్‌కు చెప్పడం జరిగిందన్నారు. అయితే పూర్నేష్, మోదీ హైకోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకొని కొన్నాళ్లపాటు ఆడి ఎప్పుడైతే రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో మోదీ అక్రమాలపై, అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మరల కేసును ప్రారంభించి వెను వెంటనే విచారణ జరిపి రెండు సంవత్సరాలు జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగిందన్నారు. ఈ రోజు మోడీ నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి రాహుల్‌గాంధీ కుటుంబం తమ రక్తాన్ని చిందించదన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి మనోహర్‌రెడ్డి, శీలం ప్రతాప్‌రెడ్డి, మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర జడ్పీటీసీ సంఘం అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్‌నాయకు లు వీరారెడ్డి, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, భారతి చంద్రం, లకావత్ సైదులు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి, బాలాజీ నాయక్, దుర్గారావు, వెంకటనర్సి రెడ్డి, చంద్రప్రకాష్, నరేందర్, కిషోర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




# సంకల్ప బలంతోనే తలసేమియాను జయించాడు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 31 (ప్రభాతవార్త):



తలసేమియా వ్యాధిపై విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూనే చిన్నారులను వ్యాధి నుండి విముక్తి కల్పించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిదని వైద్యులు బి. రమేష్‌బాబు, డి. నారాయణమూర్తి, లక్ష్మణ్‌సింగ్‌లు పేర్కొన్నారు. 5 సంవత్సరాలుగా తలసేమియాతో బాధపడుతున్న భీల్యానాయక్ తండా మటంపల్లి మండలానికి చెందిన చిన్నారి బానోత్ దిలీప్ సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా బెంగుళూర్‌లో అతి ఖరీదైన బోన్‌మ్యారో వ్యాధ్యం అతి తక్కువ ఖర్చుతో చేయించుకుని విజయవంతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో శుక్రవారం తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. చిన్నారికి సంస్థ బాధ్యులు, వైద్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రిక్కా ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ.. ఎంతో ఖర్చుతో కూడుకుని, అతిపెద్ద వైద్య చికిత్సగా పేరున్న బోన్‌మ్యారో చికిత్స చేయించుకున్న చిన్నారికి అభినందనలు తెలిపారు. సంకల్ప సంస్థకు ఇదో మైలురాయి అన్నారు. ఈ చికిత్స విజయవంతం అయితే చిన్నారులకు ప్రతి 20 రోజులకు రక్తం ఎక్కించుకునే అవసరం లేకుండా పోతుందన్నారు. చికిత్స చేయించుకుని నాలుగు నెలల తర్వాత తిరిగి సొంత ప్రాంతానికి వచ్చిన చిన్నారి ఆరోగ్యం పట్ల మరో 10 నెలలు జాగ్రత్తగా ఉండాలని, బయట వ్యక్తులను కలవకుండా ఇంటిలోనే ఉంటూ విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్ మాట్లాడుతూ.. సంస్థ చేస్తున్న సేవలను నమ్మి తమతో నడుస్తున్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల ఖర్చుతో కూడుకున్న ఈ బోన్‌మ్యారో వైద్యచికిత్సను బెంగుళూర్ సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో అతి తక్కువ ఖర్చుకు చేయించినట్లు తెలిపారు. చిన్నారికి వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకు తమ సంస్థతో కలిసి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి అందించారని, అందరి సహకారంతో తలసేమియా నుండి ఒక చిన్నారికి విముక్తి చేయగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జితేందర్ కుమార్, సంస్థ ఉపాధ్యక్షులు పి. పావని, ఉదయ్ భాస్కర్, అనిత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సారపాక, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం గత 9 ఏండ్లుగా దేశంలో కార్పొరేట్ మతోన్మాద అనుకూలంగా విధానాలను అమలు చేస్తూ, రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సి.ఐ.టి.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్ పిలుపునిచ్చారు. ఈ విషయమై బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం ప్రాంతంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సీఐటీయూ కో.కన్వీనర్ గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి సీతమ్మకు బంగారు కిరీటం బహూకరించిన పద్మ

లక్ష్మీదేవిపల్లి (ప్రభాతవార్త):



12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే శ్రీరాముల వారి పుష్కరమహా పట్టాభిషేకం సందర్భంగా భద్రాచలం రాములవారి సన్నిధిలో కొల్ల పద్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఎంపీటీసీల సంగం శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ దంపతులు పాల్గొని రామాలయంలో దీపాలు వెలిగించి పూజలు చేసారు. రామకోటి రాసి మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలి అని కోరుకున్నారు. ఎప్పుడూ పట్టాభిషేకంలో రామయ్యకు మాత్రమే బంగారు కిరీటం పెట్టేవారమని, ఈ సంవత్సరం సీతమ్మ వారు పుట్టిన సంవత్సరం కాబట్టి పట్టాభిషేకంలో సీతమ్మకు కూడా బంగారు కిరీటం పెట్టామని అన్నారు. గురువారం సీతారాముల వారి కళ్యాణానికి శుక్రవారం జరిగిన మహా పుష్కర పట్టాభిషేకానికి వచ్చి చూసినందుకు ఆనందంగా ఉంది. ఆ రామయ్య చల్లని చూపు మన అందరి మీదా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు.

# బీఆర్‌టీయూ ట్రేడ్ యూనియన్ అఫిలియేషన్ అందుకున్న సానికొమ్ము

సారపాక, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ పార్టీ అనుబంధంగా ఇప్పటివరకు కొనసాగిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం (టీఆర్ఎస్‌కేవీ)ను ముఖ్యమంత్రి కెసిఆర్ టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చిన నేపథ్యంలో దానికి అనుబంధంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్‌గా కార్మికులకు సేవలందించడం జరుగుతుందని, ఈ యూనియన్‌కు సంబంధించిన అఫిలియేషన్‌ను బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు గంజి రాంబాబు చేతులమీదుగా శుక్రవారం ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి హైద్రాబాద్‌లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పోటు నరసింహారావు, సతీష్‌యాదవ్, కంది రాజశేఖర్‌రెడ్డి, బిజ్జం బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభం

కొత్తగూడెం మున్సిపాలిటీ (ప్రభాతవార్త):



కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం 26వ వార్డు హనుమాన్ బస్తీ నందు మునిసిపాల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించారు. వైస్ ఛైర్మన్ దామోదర్ యాదవ్, వార్డు కౌన్సిలర్ అంబుల వేణుగోపాల్, డాక్టర్ మౌనిక, టిబిజికెఎస్ లెవెన్ మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రాకేష్, అశోక్, డీవో జవాన్ రవి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్‌కు ఘన సత్కారం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 31 (ప్రభాతవార్త):

పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు. షేక్ అఫ్జల్ ఆర్‌పిఎఫ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా 35 ఏళ్లపాటు పనిచేసి పదవీ విరమణ పొందగా శుక్రవారం ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు యం. శ్రీనివాసరెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ప్రొటక్షన్ ఫోర్స్ తదితరులు ఘనంగా అఫ్జల్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అఫ్జల్ కాజీపేట, వరంగల్, ఖమ్మం స్టేషన్ల పరిధిలో రైల్వే పోలీస్‌శాఖలో 35 సంవత్సరాలపాటు ఉత్తమ సేవలు అందించారని అన్నారు.






## పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ



*మణుగూరు రూరల్,మార్చి,31 ప్రభాతవార్త:*

మణుగూరు మండలం రామానుజవరంగ్రామ పంచాయితీలో గల జిల్లా ప్రజాపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం. రామిరెడ్డి, ఉపాధ్యాయులు శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షకు హాజరుకానున్న 32మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. నరసింహరావు, ఎఎంసి చైర్మన్ గడ్డం బాస్కర్, ప్రభుదాస్, సీతారాములు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాస్

*మణుగూరు రూరల్,మార్చి,31 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బార్ అసోసియేషన్ 2023-2024 నూతన అధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఉదయం బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవికి మేదరమెట్ల శ్రీనివాస్,కె. నగేష్,జాడి చొక్కారావులు పోటీపడగా నాలుగు ఓట్ల మెజార్టీతో శ్రీనివాస్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి రామ్మోహన్ ప్రకటించారు. ఉపాధ్యక్షురాలుగా చిర్రా సరస్వతి,ప్రధాన కార్యదర్శిగా చిర్ర రవికుమార్,కోశాధికారిగా వలసాల శైలజా ఎన్నికలయ్యారు. నూతన కార్యవర్గానికి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్‌పై రిటైర్ జడ్జితో విచారణ జరిపించాలి

**-సిపిఐ డిమాండ్**

*మణుగూరు రూరల్,మార్చి,31 ప్రభాతవార్త:*

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్‌పై రిటైర్ జడ్జితో విచారణ జరిపించి,దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ మండల కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్,జంగం మోహన్‌రావులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు,నిధులు,నియామకాలు ఏర్పడతాయని ఎన్నో ఆశలతో నిరుద్యోగ యువత ఉద్యమాలు చేసిందని,అనేక మంది ఆత్మ బలిదానాలు చేసుకోవడమే కాకుండా స్వరాష్ట్రం కోసం పోరాటాలు చేస్తారన్నారు. అప్పులు చేసి,తాళిబొట్టు తాకటు పెట్టి వచ్చిన డబ్బులతో కష్టపడి చదువుకుంటే..టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేయడం దారుణమన్నారు. డబ్బే లక్ష్యంగా పనిచేస్తూ నిరుద్యోగులతో ఆడుకుంటున్న వారిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



# గాలివాన బీభత్సం..

**-కూలిన చెట్లు..విరిగిన కరెంట్ స్తంభాలు**

**-నేలరాలిన వరి,తడిసిన మిర్చి**

**లబోదిబోమంటున్న రైతులు**

*కరకగూడెం మార్చి,31 ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా దాదాపు అర్ధగంట బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసి బీభత్సం సృష్టించింది. మండలంలోని పద్మాపురం గ్రామంలో భారీ వర్షం,ఆపై బలమైన ఈదురు గాలులు వీయడంతో కరెంట్ స్తంభాలు కూలిపోయాయి. ఈ సమయంలో కరెంట్ సరఫరా నిలిచి పోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామంలో గాలులకు రహదారి పక్కనే ఉన్న పెద్దచెట్టు పడింది. దాదాపు మూడు



ప్రాంతాల్లో కరెంట్ స్తంభాలు నెలకొరిగాయి. కరెంట్ సరఫరా లేకపోవడంతో ఎటువంటి ప్రమాదాలు జరగలేదు. మండంలోని భట్టుపల్లి,కల్వలనాగారం,కౌలూరు,రెగళ్ళ తదితర గ్రామాల్లో ఈదురు గాలులు,భారీ వర్షానికి కల్లాల్లో ఉన్న మిర్చిని కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు. పరుగున వెళ్లి పట్టాలు కప్పుతుండగా బలమైన గాలులకు పట్టాలు సైతం ఎగిరిపోవడంతో మిర్చి తడిసి పోయిందని రైతులు తెలిపారు. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన మిర్చి పంటను రైతులు



కల్లాల్లో ఆరబెట్టుకున్నారు. ఒక్కసారిగా ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో మిర్చి పూర్తిగా తడిసిపోయిందన్నారు. ప్రస్తుతం మిర్చి పంటకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందన్న ఆనందంలో రైతులు ఉండగా అకాల వర్షం నష్టం చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన మిర్చి రంగుమారి ధర తగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కోరంలేక నెల్లిపాక సొసైటీ మహాజనసభ వాయిదా

*అశ్వాపురం,మార్చి31,ప్రభాతవార్త.*

మండలంలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం శుక్రవారం జరగాల్సిన మహాజనసభ కోరం పూర్తికాక ఏప్రిల్ 16కు వాయిదా వేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి ప్రకటించారు. 1262మంది సభ్యులున్న సంఘంలో మహాజనసభ నిర్వహించడానికి కనీసం 126మంది సభ్యులు హాజరు కావాల్సివుండగా, 50మంది కూడా హాజరు కాకపోవడంతో మహాజనసభను ఎలా కొనసాగిస్తారని మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సంఘం మాజీ



అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి,మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,జాలె రామకృష్ణారెడ్డి మరికొందరు రైతులు ప్రశ్నించడంతో వాయిదా వేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు తెలిపారు.కొంతమంది రైతులు సభాప్రాంగణాన్ని వీడిన కొద్దిసేపటికే డీసీసీబీ ఉమ్మడి ఖమ్మం జిల్లా డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య అక్కడికి చేరుకొని డైరెక్టర్లను సమావేశపరచి మాట్లాడినట్లు సమాచారం. సంఘంలో 2021-22సంవత్సరం ఆడిట్‌లో పట్టుబడ్డ 20,06,252 రూపాయల లెక్కలు చెప్పాలని రేగా వర్గీయులు పట్టుబడుతుండగా, గత పాలకవర్గం దుర్వినియోగం చేసిన 2కోట్ల రూపాయల సంగతేంటని పాయం వర్గీయులు ప్రశ్నిస్తున్నారు.ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో సంఘసభ్యులు అయోమయంలో పడ్డారు.


## ఆదివాసి భూములను కబ్జా చేస్తున్న వారిని వదిలిపెట్టం

**-న్యాయ పోరాటంతో పాటు భౌతిక పోరాటాలు చేస్తాం**

**-విసీ, దొర,బహుజన పార్టీ అలెం కోటి**

*మణుగూరు మార్చి,31 ప్రభాతవార్త:*

ఆదివాసి భూములను కబ్జా చేస్తున్న వారిని వదిలేది లేదని,చట్టం ముందు నిలబెడతామని ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వి.సి. దొర,బహుజన సమాజ్‌పార్టీ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ అలెం కోటిలు తెలిపారు. శుక్రవారం మణుగూరు తహశీల్ధార్ కార్యాలయం ఎదుట గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న పూనెం సింగయ్య వారసులకు మద్దతూ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండల పరిదిలోని సమితి సింగారం గ్రామంలో హైకోర్టు డబ్ల్యుపి నంబర్ 26706బై2022 జిల్లా కలెక్టర్ ఆర్‌సి నంబర్ ఈ 3బై5535బై 2021 ప్రకారం సర్వే నంబర్ 314బై115 విస్తీర్ణం 5 ఎకరాల పట్టాభూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆ భూమిలో రియల్ ఎస్టేట్ మాఫియా వెంచర్లను వెంటనే సీజ్ చేయాలన్నారు. సింగయ్య భూమిని తక్షణమే వారి వారసులకు ప అప్పగించాలని లేని పక్షంలో రెవిన్యూ అధికారులపై ఉన్నత న్యాయస్థానంలో కోర్టు దాక్కరణ కింద కేసులు వేస్తామని,దశల వారిగా పోరాటాన్ని ఉధృత్తం చేస్తామని హెచ్చరించారు. వాగబోయిన శ్రీను,సోలం వెంకటరమణ, పద్మ,కుంజా కన్నయ్య,పాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సీతమ్మసాగర్ నిర్మాణపనులపై ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన నిర్వాసితులు

*అశ్వాపురం,మార్చి31,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెంవద్ద రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సీతమ్మసాగర్ బహుళార్ధసాదక ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణపనులు చేపడుతున్నట్లు చర్ల,దుమ్ముగూడెం,పినపాక,మణుగూరు,అశ్వాపురం మండలాల నిర్వాసితులు చెన్నైలోని సౌత్ జోన్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా,ట్రిబ్యునల్ పనులు నిలిపివేయాలని,అనుమతిపత్రాలను 26ఏప్రిల్ లోగా తమకు సమర్పించాలని ఆదేశాలు జారీచేసింది.ట్రిబ్యునల్ జారీచేసిన ఉత్తర్వులను శుక్రవారం నిర్వాసితులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అందజేసి,నిర్వాసితులకు న్యాయం జరిగేవరకు మీరు అండగా వుండాలని ఐదుమండలాల నిర్వాసితులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,గాదె కేశవరెడ్డి,నేలపట్ల ఫకీరారెడ్డి, వెంకటరాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి,శ్యామల మోహన్‌రెడ్డి, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,బట్టా విజయ్‌గాంధీ, సబ్కా వీరయ్య,నాగార్జున నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్పాస్ నిర్మాణం పూర్తి చేయాలి

**ఆలేరు, మార్చి 31, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా గత నాలుగు సంవత్సరాలుగా అసంపూర్తిగా రైల్వే అండర్పాస్ నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అద్యక్షులు శ్రీ పివి శ్యాంసుందర్‌రావు ప్రారంభించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, హరి శంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో పివి శ్యాం సుందర్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం



చేయవలసిన అండర్ బ్రిడ్జిని పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన దీనికి అప్రోచ్ రోడ్డు నిర్మించలేకపోయినా స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారు. అయినా ఇక వదిలిపెట్టేది లేదు ఇది పూర్తిగా నిర్మాణం అయ్యేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనకాడేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా శక్తి కేంద్రాల ఇంచార్జి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు తునికి దశరథ, పసుపు నూరి వీరేశం, సముద్రాల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం రాజు, ఉపాధ్యక్షులు జట్ట సిద్దులు, కల్లెం రాజు, ఎనగందుల రమేష్, పగడాల శ్రీనివాస్, మిట్టపల్లి బాస్కర్‌గౌడ్, సతీష్‌గౌడ్, నంద గంగేష్, వస్తం ఆంజనేయులు, వడ్డేమాన్ కిషన్ నరసింహారెడ్డి, అయిలి సందీప్, కూడికల మురళి, పూల హనుమంతు కటకం వెంకటేష్, ఎగ్గిడి సిద్దులు, శంకర్, ముత్యాల శ్రీనివాస్, వికలాంగులు, వృద్దులు, ప్రజలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కమిటీ ప్రమాణస్వీకారం



**ఆలేరు, మార్చి 31, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు బార్ అసోసియేషన్ ఎలక్షన్ అధికారి తుంగ హరికృష్ణ, శ్రీహరి ఆధ్వర్యంలో రావుల రవీందర్‌రెడ్డి బార్ అధ్యక్షునిగా డప్పు వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా గొట్టిపాముల సాయి కృష్ణ, జెనరల్ సెక్రెటరీగా ఎర్ర గుంట్ల కిరణ్ జాయింట్ సెక్రటరీగా, బోయిని హన్మంతు కోశాదికారగా, సంతోష గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా, ఎండీ చంద్‌పాష ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా శుక్రవారం రోజున నూతన ప్రమాణ స్వీకారోత్సవం చేశారు.

## పౌర హక్కుల పట్ల బాధ్యత కలిగి ఉండాలి

**నూతనకల్, మార్చి 31, ప్రభాతవార్త:**



పౌర హక్కుల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ హక్కులను వినియోగించుకుంటూ ఇతరుల హక్కులకు భంగం కలగకుండా స్నేహబావంతో మెలుగుతూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిదర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల మల్లారెడ్డి, తహశీల్దార్ జమీరుద్దీన్, డిటీ శ్రీదర్, మండల వైద్యాదికారి కీసర ఆశ్రితరెడ్డి, ఎంపీఓ శశికళ, ఆర్ఐ సుప్రజా, ఏపీఎం కరుణాకర్, అంగన్వాడీలు, రేషన్ డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర

**నూతనకల్, మార్చి 31, ప్రభాతవార్త:**



ఈ నెల మూడవ తారీకున జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పార్టీ సమావే శంలో మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని పార్టీ శ్రేణులు కార్యకర్తలు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు మహేశ్వర చంద్రకళ వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కల్లెం కృష్ణారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, స్థానిక గ్రామశాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, ఆయా గ్రామాల గ్రామశాఖ అద్యక్ష కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం గద్దెదిగడం ఖాయం

**పెన్‌పహాడ్, మార్చి 31, ప్రభాతవార్త:**



ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. శుక్రవారం జీపు ప్రచార జాత పెన్‌పహాడ్‌కు చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎఇన్నకలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం ఏప్రిల్ 5న డిల్లీలో నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అద్యక్షులు రాంబాబు, రణపంగా కృష్ణ, గుంజ వెంకటేశ్వర్లు, పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా అద్యక్షులు దనియాకుల శ్రీను, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైట్లు వెలగక అంధకారంలో హాలియా మున్సిపాలిటీ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రమైన హాలియా మున్సిపాలిటీలో ఎంతో అర్భాటంగా ప్రారంభించిన విద్యుత్ లైట్లు గత కొంత కాలంగా వెలగకపోవడంతో హాలియా పట్టణంలో అంధకారం నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి అరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అర్భాటంగా హాలియాలో విద్యుత్ లైట్లను ఎమ్మెల్యే భగత్ ప్రారంభించిరాన, గత కొంత కాలంగా విద్యుత్ లైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్ పట్టించుకోవడం లేదన్నారు. హాలియాలో విపరీతంగా ఇంటి పన్నులు పెంచారని, డ్రైనేజీలు, అంతర్గత రహదారి, తాగునీటి వంటి ప్రజలు ఎదర్కొంటున్న పలు సమస్యలపై త్వరలోనే మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టేందుకు కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. సమావేశంలో జలపాటి రాఘవేంద్ర, కంపసాని వెంకన్న, కాళ్ల సైదులు, బైరు శ్రీకాంత్, బుయ్య రామాంజి, దాయపు శివ ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి: పటేల్



**పెన్‌పహాడ్, మార్చి 31, ప్రభాతవార్త:**

జాటా మాటలతో మోసం చేసి గద్దెనెక్కిన తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దెదించాలని కాంగ్రెస్ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి కోరారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకోనేందుకు చేపట్టిన హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్ర శుక్రవారం మండల పరిధిలోని పొట్లపహాడ్, నాగులపాటి అన్నారంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఎక్కడ కూడా చివరి వరకు చేరలేదని డబుల్ బెడ్‌రూం మండలంలో సింగారెడ్డిపాలెం, చీద్లేలకు గ్రామాలకు మాత్రమే పర్మితమై య్యాయని, చీదెల్ల గ్రామంలో శిదిలావాస్థకు చేరేయని ఆరోపించారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకటరెడ్డి, యాట ఉపేందర్, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, మట్టయ్య, బంటు చొక్కయ్య, పాలవరపు వేణు స్వామినాయుడు, గోపాల్‌రెడ్డి, నామా ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అందత్వ నివారణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**తుంగతుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:**

అందత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని దీనికోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారని ఉమ్మడి జిల్లా డీసీసీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అద్యక్షులు తాటికొండ సీతయ్యలు అన్నారు. శుక్రవారం సంఘం గ్రామంలో రెండో విడత కంటి వెలుగును ప్రారంభి మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన వారందరికీ కంటి చూపు సమస్య ఏర్పడుతుందని దీంతో వారు ప్రైవేట్ కంటి డాక్టర్లను సంప్రదించడం వల్ల ఆర్థికంగా ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏశమల్ల సుశీలసామెల్, ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీను, పంచాయితీ కార్యదర్శి కాంపాటి శేఖర్, ఉపసర్పంచ్ జటంగి అనిత లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి



**డిండి, మార్చి 31, ప్రభాతవార్త:**

ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాదవరం సునీత జనార్దన్‌రావు పేర్కొన్నారు. శువ్రారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. చిరుదాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజలవణాలు అందుతాయన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి శైలి స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ, కాశన్న, ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ, బుషిపాక వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక అంగన్వాడీ సిబ్బంది, చంద్రకళ, లావణ్య ఆశా వర్కర్లు జ్యోతి, సరిత, శ్రీదేవి, ఏఎన్ఎంలు రుక్సానా స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## చిన్నారులకు చేయూత



**మోతె, మార్చి 31, ప్రభాతవార్త:**

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఓర్సు రాయుడు దేవి దంపతులు జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో అనాథలైన పిల్లలకు మా వంతు సహకారం అందిస్తామంటూ ముందుకు వచ్చారు. టీఎస్ యుటీఎఫ్ మోతె మండల కమిటీ వారు శువ్రారం రూ.25 వేలలను పిల్లల అకౌంట్లో పిక్స్‌డిపాజిట్ చేశారు. వీరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చింతారెడ్డి వీరారెడ్డి, బండిపాపిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ నెంబర్ పల్లె అనిల్ కుమార్, మండల అధ్యక్షులు ఎలే సీనయ్య, ప్రధాన కార్యదర్శి దామళ్ల నరేందర్, ఉపాధ్యక్షులు సాయి శ్యామ్, చిట్యాల ఉపేందర్ పలేటి ప్రసాద్, గ్రామ సర్పంచ్ ఆంగోత్ నాగు నాయక్, ఎంపీటీసీ కవితా మహేందర్, గ్రామశాఖ అద్యక్షులు సాజ్య నాయక్, దేవా నాయక్, యూత్ అద్యక్షులు శోభన్, ఆంగోత్ రవి, నాగుల మీర, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి

**సూర్యాపేట, మార్చి 31, ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందిన సంఘటన శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని బీబీగూడెం తండలో చోటుచేసుకుంది. దరావత్ హార్య రోజు లాగానే పశువులను తోలుకొని మేత కోసం గేదెలను తీసుకెళ్లాడు. ప్రమాదంగా వేలాడుతున్న విద్యుత్‌తీగలు తగిలి షాక్‌తో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారులకు ప్రమాదంగా విద్యుత్ తీగలు ఉన్నాయని రైతులు చెబుతున్నా పట్టించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే గేదె మరణించిందని ఆయన ఆరోపించారు.

# ఘనంగా అంకమ్మ తల్లి జాతర మహోత్సవాలు





**దర్శించుకున్న మాజీ మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మెచ్చా**

*దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:* మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి మహాలక్ష్మి తల్లి మరియు పోతురాజు స్వామి బొడ్రాయి, ఆంజనేయ స్వామి తిరునాళ్ళ మహోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో అమ్మవార్లకు, స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాగా తిరునాళ్ళ ఉత్సవాలను పురస్కరించుకొని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావులు ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేశారు. వారిని ఆలయ కమిటీ ఘనంగా ఆహ్వానించింది. అందే విధంగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర నాయకులు పర్వతనేని రామకృష్ణ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, దొడ్డాకుల రాజేశ్వరావు, దొడ్డా రమేష్, తుమ్మల శేషు, కాసాని నాగ ప్రసాద్, వసంతరావు, యార్లగడ్డ బాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీకి అండగా నిలుద్దాం



*మహబూబాబాద్, మార్చి31, ప్రభాతవార్త* దేశంలో జరుగుతున్న కుంభకోణాలపై పార్లమెంట్‌లో కాంగ్రెస్‌పార్టీ నేత రాహుల్‌గాంధీ నిలదీస్తుంటే నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం సమాదానం చెప్పలేక రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ ఆదివాసీ జాతీయ వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఓబిసి కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రంలో ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తుందని, దేశాన్ని దోచుకునే వ్యక్తులను స్వేచ్ఛగా వదిలేసి ప్రజల కోసం పోరాడుతున్న వ్యక్తులపై కేసులు పెట్టడం నీచమైన చర్య అని అన్నారు. దేశప్రజలంతా మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఒకత్రాటిపైకి వచ్చి పోరాడాల్సిన సమయం అసన్నమైందని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధ, జిల్లా ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మాజీ జెడ్పిటిసిలు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లుపద్మ, హెచ్.వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, గుగులోతు నరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ నిర్ధారణ నేరం

*మహబూబాబాద్, మార్చి31, ప్రభాతవార్త* గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్ష 1994చట్టం ప్రకారం ఆడైనా మగైనా చెప్పడం చట్టరీత్యా నేరం అని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అడ్వైజరీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ,పురుషులు సమానమేనని వారి మధ్య ఎటువంటి వివక్ష ఉండకూడదన్నారు. పురుషునికంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని ఈనాడు అన్ని రంగాల్లో స్త్రీలు పురుషులతో పోటీ పడుతున్నారని అన్నారు. కొన్నిసందర్భాల్లో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్దపడుతున్నాయని, తగ్గిపోతున్న స్త్రీల సంఖ్య ఆందోళన కలిగిస్తుందన్నారు. మహిళల పట్ల శారీరక, మానసిక దౌర్జన్యం, వరకట్న మరణాలు, ఆత్మహత్యలకు ప్రేరేపించడం, మానభంగాలు, వైద్యపరమైన నిరాధారమైనవని ఆడ శివువులను పుట్టానివ్వాలని అన్నారు. పిసిఎన్‌డిటి చట్టంపై అందరికి అవగాహన కల్పించడాలని కోరారు. ఈ సమావేశంలో ఉప వైద్యాధికారి ఉమాగౌరీ, నోడల్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష, వైద్యులు మురళీధర్, నాగవాని, జగదీశ్వర్, ఇంచార్జ్ డిప్యూటి డెమో కెవి రాజు, హెఈ మహేందర్‌రెడ్డి, ఎన్‌జివో ప్రతినిధి వెంకటేష్, డిపిఎం రుక్ముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

*మహబూబాబాద్,నెహ్రూసెంటర్, మార్చి31, ప్రభాతవార్త* పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ పీరయ్యమాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక నెహ్రూసెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్రప్రభుత్వం గత ఎన్నికల్లో గెలిస్తే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మాదగిలను మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు అబ్బూరి వినోద్‌రెడ్డి, ఎండి రజియా, కత్తుల రేణుక, చాగంటి రమేష్, పొలెపాక ప్రవీణ్, అరుణ, శ్రీను, బిక్షపతి, గంట శ్రీను, వెంకటేశ్వర్లు, యాకయ్య, ప్రేమ్‌సాగర్, రవి, సంజీవ, యుగేందర్, రామరాజు, పద్మ, లక్ష్మి, సరిత, రేణుక, కవిత, చంద్రకళ పాల్గొన్నారు.



## సత్యాగ్రహ సంకల్ప దీక్షలో బలరాం బెల్లయ్య

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

రాహుల్ గాందీ లోక్‌సభ సభ్యత్వంను రద్దుచెయ్యడాన్ని నిరసిస్తూ శుక్రవారం జిల్లాకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి,ఎస్టీ,ఎస్సీ ,మహిళా కాంగ్రెస్ ,కిసాన్ సెల్,యూత్‌కాంగ్రెస్ ,ఎన్ఎస్‌యుఐ,అనుబంద సంఘాల అద్వర్యంలో బిజెపి కేంద్రప్రభుత్వ అప్రజాస్వామిక విదానాలకు వ్యతిరేకం గా చేపటిన సంకల్ప యాత్రదీక్షలో కేంద్రమాజీమంత్రి బలరాం నాయక్, ఏఐసిసి ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ వైస్ చెర్మన్ డాక్టర్ తేజావత్ బెలయ్య నాయక్ దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్షలో ఇంకా ఓబిసి సెల్ జిల్లాఅధ్యక్షుడు మేకలవీరన్న,మాజీ జడ్పీ టిసిలు జిన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు ,హెచ్ వెంటేశ్వర్లు ,ఎంపిటిసిల రాష్ట్ర పోరంల కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, యస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్‌నాయక్, జిన్నారెడ్డి వెంటేశ్వర్లు, జిల్లా మహిళాఅధ్యక్షురాలు రాధ,ఎస్టీసెల్ జిల్లా అద్యక్షుడు ప్రసాద్ నాయక్ పూర్ణచందర్, అరుణ్‌నాయక్,సత్యనారాయణ, వెంట్రాంపురం సర్పంచ్ రాముునాయక్ తదితరులు పాల్గోన్నారు.






## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



*దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:* మండల కేంద్రం దమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఉపయోగ పడే సామగ్రిని శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి పసుమర్తి మల్లిఖార్జునరావు ఆర్థిక సహకారంతో 71 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్, హాల్‌టికెట్‌కు అవసరమైన కవరు తదితర సామగ్రిని వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలకు మంచిగా వ్రాసి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్‌అలీ, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుపై ఒక రోజు శిక్షణ



*అశ్వారావుపేట రూరల్, మార్చి 31 ప్రభాతవార్త:* మండల పరిధిలోని మల్లాయిగూడెం పంచాయతీ పండువారిగూడెం గ్రామంలో పామాయిల్ సాగు సమగ్ర యామాన్య పద్ధతులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గిరిజన ఉప ప్రణాళిక 2022-23లో భాగంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల, ఉద్యాన విభాగంల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రొఫెసర్‌లు, ఉద్యాన అధికారులు పామాయిల్ సాగుపై చేపట్టవలసిన పద్ధతులను, ఎరువుల యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. చీడ పీడల నివారణ, జీవన ఎరువుల ప్రాముఖ్యతల గురించి తెలియజేశారు. శిక్షణా తరగతులలో పాల్గొన్న వారికి కూరగాయల విత్తనాలు, మామిడి అంట్లు, 15కేజీల వర్మికంపోస్టును పంపిణీ చేశారు. అదే విధంగా మల్లాయిగూడెం పంచాయతీకి పామాయిల్ గెలలను కోసే పరికరం, మొబైల్ వర్మిబెడ్లు వితరణగా అందజేశారు. అనంతరం రైతులకు డ్రోన్ సహాయంతో పురుగు మరియు కలుపు మందు పిచికారీ చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి నీలిమ, డాక్టర్ ఐవిఎస్ రెడ్డి, డాక్టర్ రామ్‌ప్రసాద్, డాక్టర్ టి పావని, డాక్టర్ రెడ్డి ప్రియ, డాక్టర్ గోపాలకృష్ణ మూర్తి, సిద్దప్ప, నాగాంజలి, స్రవంతి పాల్గొన్నారు.

## క్రమశిక్షణ భవిష్యత్తుకు బాట వేస్తుంది



*మహబూబాబాద్,నెహ్రూసెంటర్, మార్చి31,ప్రభాతవార్త* సమాజంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందని వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 9వవార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.




# అంతర రహదారులను సిసి రోడ్లుగా మార్చటమే పంచాయతీ లక్ష్యం





*కారేపల్లి ప్రభాతవార్త, మార్చి 31*

గ్రామీణ ప్రాంతాలలో అంతర రహదారులను సిసి రోడ్లుగా మార్చటమే ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ముత్యాల సత్యనారాయణలు అన్నారు. సింగరేణి మండలం మాదారం పంచాయతీలోని గోవిందుతండాలో శుక్రవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ మంజూరి చేసిన రెండు సిసి రోడ్ల పనులను ఎంపిటిసి రూపా నాగేశ్వరరావు, స్తానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తూ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపిస్తుందనా న్నరు. నేడు పంచాయతీలలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి అవుతున్నాయని చెప్పారు. వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. పంచాయతీలకు లక్షలాది రూపాయలు నిదులు మంజూరిచేస్తూ అభివృద్ధి పనులు పూర్తిచేసామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, అజ్మీర వీరన్న, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, బానోతు కుమార్, మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, బానోతు కోటి, బానోతు నగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

*కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :*

ప్రభుత్వ సంక్షేమ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా రోజువారి జీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత, మిల్లెట్స్ రకాలు, ఉపయోగాలు, వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ప్రతిజ్ఞ హ్యాండ్ వాష్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, రఘునాథ్, సైన్స్ టీచర్స్ వెంకటరమణ, పద్మ, లోకల్ అంగన్వాడీ టీచర్స్ వసంత, ఉపేంద్ర, జ్ఞానమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం ఊరేగింపులో ఘర్షణ

### _ పలువురికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి ఊరేగింపులో ఘర్షణ జరిగింది.పాత కక్షలతో పలువురు దాడి చేసుకున్నారు.స్వామివారి ఊరేగింపు సందర్భంగా గ్రామంలో మేళతాళాలతో ఒక వర్గం, డీజే సౌండ్ బాక్సులతో మరో వర్గం పాల్గొన్నాయి. రెండు వర్గాల మధ్య పాతకక్షల నేపథ్యంలో వివాదం ముదిరింది.ఇరువర్గాలు పరస్పరం రాళ్ళు విసురుకుంటూ దాడికి పాల్పడగా, పలువురికి గాయాలు కాగా, డీజే బాక్సులు, ఆటో ధ్వంసం అయ్యాయని స్థానికులు శుక్రవారం తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




*కురవి, మార్చి31, ప్రభాతవార్త*

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 2,3వ తేదీలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకేంద్రంలో తలపెట్టిన ఐఎఫ్టియు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.కె మదార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో మతోన్మాదం విధ్వేషం కట్టలుతెంచుకొని ప్రజలపై స్వైరవిహారం చేస్తుందని ధ్వజమెత్తారు. అధిక ధరలకు అంతులేకుండా పోయిందని, కొనుగోలు శక్తి క్షీణించి జీవన ప్రమాణాలు మరింతగా దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో తలపెట్టిన రాష్ట్రమహాసభలో పెంకు కార్మికులతోపాటుగా ఇతర రంగాల కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు బి.లింగ్యా, కోశాధికారి సావడి దుర్గాప్రసాద్, దేశలంక ఏకాంబరం, ఉప్పలయ్య, రెడ్డి, మోహన్, చిన్నారావు, పరుశురాం, వీరన్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌తో మారనున్న గ్రామాల రూపురేఖలు



*చిన్నగూడూరు, మార్చి31, ప్రభాతవార్త*

కేంద్రప్రభుత్వం స్వచ్ఛభారత్‌మిషన్ గ్రామీణ ఫేజ్-2 ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చడం కోసం పూర్తిస్థాయిలో కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతుందని ఎంపిపి వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి అన్నారు. సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, మహిళసంఘం, ఆశ, అంగన్వాడీ, ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు శిక్షణ ఇచ్చి అందులో ప్రతి గ్రామం నుండి నలుగురిని ఎంపిక చేసి వారికి మూడురోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే క్రమంలో శుక్రవారం మండలంలోని జయ్యారం గ్రామ రైతువేధికలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు స్వచ్ఛభారత్‌మిషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిడివో శ్యాంసుందర్, మండల పంచాయతీ అధికారి కిన్నెర యాకయ్య, గ్రామపంచాయతీ కార్యర్ధులు, ఎంపియం, ఎపివో, అంగన్వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



*చిన్నగూడూరు, మార్చి31, ప్రభాతవార్త*

మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదొవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్ల తేజోన్నతరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పెరు తీసుకరావాలని తెలిపారు. విద్యార్థులు స్నేహబావంతో కలసిమెలసి మెలగాలని, ఉన్నతశిఖరాలను అదిరోహించే విధంగా నిరంతరం కృషిచేయాలన్నారు. ఏప్రిల్ 3వ తేదీన జరిగే పది పరీక్షల్లో 100శాతం జీపిఏ సాదించి పాఠశాలకు పెరు నిలబెట్టాలన్నారు. అనంతరం స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో పదొవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిళ్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు రాచకొండ ఉపేందర్, మురళి, రామోహన్‌రెడ్డి, మధు, నవీన్, కిషన్, రత్తు, రహిమున్నీసా, పిఈటి అవారి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

--------

## పట్టా భూమిలో వ్యర్ధ పదార్ధాలు



*కారేపల్లి ప్రభాతవార్త, మార్చి 31*

మా స్వాదీనంలో ఉన్న పట్టాభూమిలో పంచాయతీ ట్రాక్టర్ ద్వారా వ్యర్ధ పదార్ధాలు వేసారని ఈ విషయమై తగు విచారణ చేయాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు వెంకటియాతండాకుచెందిన అజ్మీర బికి తెలిపారు. సింగరేణి మండలం వెంకటియాతండాలో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నా కుమారుడైన అజ్మీర మంగిత్యానాయక్‌కు 438బై 1,బై1,బై1బై2 భూమిలో సర్వేనెంబర్‌లో ఎకరం పది కుంటల భూమి ఉంది. రెండురోజుల క్రింద పంచాయతీ ట్రాక్టర్ ద్వారా వ్యర్ధ పదార్ధాల ద్వారా మా భూమిలో పోసారన్నారు. పంచాయతీకి డంపింగ్‌యార్డు ఉండగా మా భూమిలో ఎలా పోసారని పంచాయతీ కార్యదర్శి లోకేశ్వరీని అడగ్గా ఇచ్చిన సమాదానం సక్రమంగా లేదని చెప్పారు. ఈ విషయంలో తనకు న్యాయం కావాలని కోరుతూ పోలీసుస్టేషన్‌లో మంగిత్యానాయక్ పిర్యాదు చేసాడన్నారు. దీనికి సంబందించి పంచాయతీ కార్యదర్శి లోకేశ్వరిని వివరణ అడగ్గా అర్ధరాత్రి సమయం కావడంతో పంచాయతీ సిబ్బంది అక్కడ పోసినట్లు తెలిసిందని, వ్యర్ధ పదార్ధాలు తొలగించేవిధంగా చర్యలు చేపడతామన్నారు. ఇదిలా ఉండగా వ్యర్ధ పదార్ధాలు పోసిన ప్రాంతాన్ని పరిశీలించటానికి విలేకరులు, బాధితులు వెళ్లగా అప్పటికే అవి కాలి బూడిదవడం విస్మయం కలిగించింది.

## మొగిలి శ్రీనుకు మల్లిబాబు యాదవ్ పరామర్శ

*కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :*

పండితాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్బంగా రామాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవం అనంతరం జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులపై దాదాపు 50మంది దుండగులు ఉద్దేశపూర్వకంగా రాళ్ళతో దాడి చేయడం వలన ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తులకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స తీసకుంటున్న మొగిలి శ్రీనును డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా మైనార్టీ నాయకులు షేక్‌ఫతే మహమ్మద్ పరామర్శించి మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఈ సందర్బంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... సామరస్యంగా, శాంతియుతంగా జరుగుతున్న శోభాయాత్ర కార్యక్రమంను చూసి ఓర్వలేని కొంతమంది దుండగులు ఊరేగింపును చెదరగొట్టాలని, వృద్ధులు, మహిళలు అని చూడకుండా రాళ్ళతో దాడి చేసి గాయపరచడం వారి దుర్మార్గపు చర్యకు పరాకాష్ట అని దీనిపై పోలీసులు స్పందించి తక్షణమే వారిని అరెస్ట్ చేయాలని, ఎస్టీ అట్రాసిటి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో శాంతియుతంగా ఉండాలని గ్రామ ప్రజల్ని మల్లిబాబు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలోన చల్ల నాగరాజు, బాధావత్ నాగరాజు, భూక్యా రవి, డేరంగుల తిరపయ్య, తురక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగింపులో ఘర్షణ

### డీజె బాక్సులు, ఆటో ధ్వంసం

*కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :*

శ్రీరామనవమిని పురస్కరించుకుని కామేపల్లి మండలంలో పాత కక్షలతో పలువురు దాడి చేసుకున్నారు. పండితాపురంలో నిన్న రాత్రి స్వామివారి విగ్రహం ఉరేగింపు సందర్బంగా గ్రామంలో మేళాతాళాలతో ఒక వర్గం, డీజే సౌండ్ బాక్సులతో మరో వర్గం పాల్గొన్నాయి. 2వర్గాల మధ్య పాతకక్షల నేపథ్యంలో వివాదం ముదిరింది. ఇరువర్గాలు పరస్పరం రాళ్ళు విసురుకుంటూ దాడికి పాల్పడగా, పలువురికి గాయాలు కాగా, డీజే బాక్సులు, ఆటో ధ్వంసం అయింది.

# ఆత్మీయ సమ్మేళనానికి రండి

- ఇంటింటికీ ఆహ్వాన పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సండ్ర - వీధులలో పూలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన మహిళలు





*సత్తుపల్లి,మార్చి 31, ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్‌ల పిలుపు మేరకు గ్రామాలలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళన సంబరాలు నిర్వహించడానికి సమాయత్తమవుతున్నారు. నియోజవర్గంలో 18 ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించ తలపెట్టగా ప్రతి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను భాగస్వామ్యులను చేసేందుకుగాను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండంలోని బేతుపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సమ్మేళన ఆహ్వాన పత్రికలను అందజేశారు. గంగారం ఎంఆర్ గార్డెన్‌లో రెండవ తేదీన జరుపతలపెట్టిన పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు కుటుంబ సమేతంగా విచ్చేయాలని శుక్రవారం బేతుపల్లి గ్రామంలోని ఇంటింటికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యుఉ వీధులలోని పూలతో స్వాగతం పలికి హారతులిచ్చారు. మ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సీఎం కేసీఆర్ ఆత్మీయ సందేశ కరపత్రాలను, గంగారం సమ్మేళన ఆహ్వాన పత్రిక, ప్రతి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ప్రచురించిన క రపత్రాలను ప్రతి ఇంటికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేశారు. శ్రీరాముడి పట్టాభిషేకం జరిగిన ఈ రోజున ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం చేపట్టడం శుభ పరిణామమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి, పెనుబల్లి ఎంపీపీలు దొడ్డా హైమావతి శంకర్‌రావు, లక్కినేని అలేఖ్య, సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మాజీ ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, జెడ్పిటిసి కె. రామారావు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రఫీ, అంకం రాజు, యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, ఎస్‌ఎస్ పాలెం సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కరాటేలో స్వర్ణ పతకాలు సాధించిన డీఏవి విద్యార్థులు

*సత్తుపల్లి,మార్చి 31, ప్రభాతవార్త:*

మార్చి 29,30వ తేదీలలో గోవాలో గల శ్రీ మనోహర్ పారేకర్ విండోర్ స్టేడియంలో జరిగిన 3వ ఏషియన్ కరాటే చాంపియన్ షిప్ 2023లో

పుణపోషి ఫోటోఖాన్ స్పోట్స్ కరాటేలో అసోసియేషన్ ఇండియా కరాటే మాస్టర్ బీహాన్, ఎర్రా శ్రీకాంత్ సౌజన్యంతో సత్తుపల్లి మండలం, గంగారంలోని సాయిస్ఫూర్తి డీఏవి స్కూల్ విద్యార్థులు స్వర్ణ పథకాలు సాధించి మరోసారి డీఏవి స్కూల్‌కు పేరు ప్రఖ్యాతలు సాధించారు. పాఠశాల హెడ్ మాస్టర్ సిదానంద్ పనేగావ్ తెలిపిన వివరాల ప్రకారం 10, 11, 12 సంవత్సరాల బాలుర కరాటే విభాగంలో జతిన్ సాయి స్వర్ణ పతకం, సునిత గుప్తా, కె.రాణా, కె. హేమాద్రి, మోహిత్, స్వర్ణ పతకాలను సాధించగా, 12 సంవత్సరాల బాలికల విభాగంలో ఐ.రుషి ప్రమీల, 13,14 సంవత్సరాల బాలుర విభాగంలో జి.శంకర్, సీహెచ్.విష్ణు, హర్ష మరియు సాయి విఘ్నేష్‌లు రజిత పతకాలను కైవశం చేసుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు 22 విభాగాలలో పాల్గొనగా మొత్తం 9 స్వర్ణ పతకాలు, 1 రజిత పతకం మొత్తం 10 పతకాలను డీఏవీ స్కూల్ విద్యార్థులు సాధించారని ప్రిన్సిపల్ సిధానంద్ తెలిపారు. విజేతలకు




కళాశాల చైర్మన్ అండ్ రాజ్య సభ సభ్యులు డా.బండి పార్థసారథిరెడ్డి డీఏవీ తెలంగాణ జోన్ రీజనల్ ఆఫీసర్ వీఎన్ఎన్ శేషాద్రి సాయి స్ఫూర్తి డీఏవి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాసన ఎడ్యుకేషల్ ట్రస్టీ బండి అన్విద, సాయిస్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డా. సిహెచ్. విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదికి పది సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి

## బీసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

*సత్తుపల్లి,మార్చి 31, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని బీసీ వసతి గృహాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థలకు ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పది పరీక్షలలో పదికి పది సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 10 వేలు గనదును ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వనున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు. సత్తుపల్లి బీసీ హాస్టల్‌లోని విద్యార్థులకు సత్తుపల్లి బీసీ సంఘం అధ్యక్షులు సిహెచ్. మాధవరావుతో కలిసి శ్రీనివాస్ విద్యార్థులకు విద్యార్థులకు పది పరీక్షల సామాగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 10 వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న బీసీ విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులకు ధీటుగా



అత్యధిక మార్కులు సాధించి ఈ ప్రోత్సాహక నగదు బహుమతులను సాధించుకోవాలని విద్యార్థులను శ్రీనివాస్ ప్రోత్సహించారు. ఆయన వెంట నియోజవర్గ అద్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, నియోకవర్గ కార్యదర్శి రంగారావు, వి. నాగభూషణం, ప్రచార కార్యదర్శి కోట సత్యనారాయణ, యూత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెజవాడ సాయి శేషు, ఆ సంఘం నాయకులు తిరుమలరావు, రాయల కోటి, విద్యార్థుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## రేజర్లలో సీసీ రోడ్లు పనులు ప్రారంభం

*సత్తుపల్లి,మార్చి 31,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రేజర్ల గ్రామ పంచాయతీలో సింగరేణి సేఫ్ నిధులతో తపెట్టిన సీసీ రోడ్ల పనులను శుక్రవారం పారంభించారు. ఇటీవల ఈ రోడ్డు పనులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శంకుస్థాపన చేయగా, గుత్తేదారు శుక్రవారం పనులు ప్రారంభించారు. సింగరేణి సేఫ్ నిధులు రూ. 50 లక్షలతో సిసిరోడ్లు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రూ. 25 లక్షలు, ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 10 లక్షలు మొత్తం రూ. 70 లక్షలతో పంచాయతీలో 15 సీసీ రోడ్లు నిర్మించనున్నారు. శుక్రవారం ప్రారంభించిన ఈ పనుల వల్ల సర్పంచ్ జక్కుల ప్రభాకర్, జెడ్పిటీసీ ఈసంపల్లి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ఆత్మ రక్షణకు కరాటే

### బెటాలియన్ కమాండెంట్ జమీల్‌పాషా




*సత్తుపల్లి,మార్చి 31, ప్రభాతవార్త:*

సమాజంలో ప్రస్తుత పరిస్థితులలో శారీరక వ్యాయామం ఎంతో అవసరమో కరాటే కూడా అంతే అవసరమని గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా అన్నారు. సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం కారటేపై శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ జమీల్ పాషా పాఠశాల ప్రిన్సిపల్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వ్యాయామం, వ్యక్తిగత క్రమశిక్షకణ, కారటే, డాన్స్, హ్యాండ్ రైటింగ్ వంటి తదితర కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతి శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్రావు, కరాటే నేషనల్ రఫరీ పిచ్చయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో గాలి, వాన భీభత్సం

*పెనుబల్లి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:*





మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో వర్షం రావడంతో మండల వ్యాప్తంగా పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. మామిడి తోటలలో కాయలు నేల రాలడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. 2 గంటల పాటు మండలమంతా అంధకారంలో ఉంది. విద్యుత్ అధికారులు త్వరిత గతిన మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను అందించారు.

# వాసుదేవరావు అభినందనీయుడు : కందాళ





నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:
అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మన్ననలను పొందిన దానావత్ వాసుదేవరావు అభినందనీయడని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. నేలకొండపల్లి మండల పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం స్దానిక సీతారామ ఫంక్షన్‌హల్ నందు మండల పరిషత్ ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేసి పదవీ విరమణ పొందుతున్న దానావత్ వాసుదేవరావు పదవీ విరమణ మహోత్సవం సభ జరిగింది. ఈ సభలో పదవీ విరమణ పొందుతున్న దానావత్ వాసుదేవరావు, ఉమ దంపతులను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. అలాగే, దానావత్ వాసుదేవరావు,ఉమ దంపతులను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. దానావత్ వాసుదేవరావు,ఉమ దంపతులను స్దానిక మండల ప్రెస్ క్లబ్ కమిటీ గౌరవాధ్యక్షుడు అత్తులూరి హనుమంతరావు, అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు, కార్యదర్శి తోళ్ళ బుచ్చాలు, కార్యవర్గసభ్యుడు మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతేకాక, స్దానిక ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎస్సై స్రవంతి, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, టైపిస్ట్ హుస్సేన్, మండల పరిషత్ సిబ్బంది పదవీ విరమణ పొందుతున్న దానావత్ వాసుదేవరావు,ఉమ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సభలో మండల మాజీ అధికారులు ఎండి నవాబ్‌పాష, ఎస్‌వీఆర్ పురుషోత్తమరావు, రవీందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మానుకొండ దుర్గారావు, పోటు రంగారావు, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఇజిఎస్ సిబ్బంది, వివిద రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘం అభివృద్ది కోసం కృషి చేస్తా

నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:
రైతుల సహకారంతో సహకార సంఘం అభివృద్ది కోసం కృషి చేస్తానని చెన్నారం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం చెన్నారం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సభలో సంఘం జమా ఖర్చులు, బడ్జెట్ అంచనా వివరాలను ఆమోదించారు. పలు నిర్ణయాలు, తీర్మానాలు సభలో తీర్మానించారు. సొసైటీ కార్యాలయం నందు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రుణాలు తీసుకున్న లబ్దిదారులు, రైతులు సకాలంలో చెల్లించి సంఘం ఆర్దికాభివృద్దికి సహకరించాలని ఆయన కోరారు. ఈ



సమావేశంలో చెన్నారం గ్రామ సర్పంచ్ ఎస్‌కే.మస్తాన్, సొసైటీ డైరక్టర్‌లు రచ్చ నర్సింహారావు, పుసులూరి భాస్కరరావు, సుల్తాన్ వీరబాబు, కొక్కిరేణి నాగేశ్వరరావు, ఎస్‌కే.మదార్, సొసైటీ మాజీ చైర్మన్ తోటకూర పుల్లయ్య, సిఇవో ఎస్‌వి సత్యనారాయణమూర్తి, రైతులు కోదాటి శ్రీనివాసరావు, గంజికుంట్ల స్వామి, బట్టపోతుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖలో సభ్యత్వ నమోదు కోసం స్కీల్ టెస్ట్





ముదిగొండ,మార్చి 31, ప్రభాతవార్త :
మత్స్యకారులుగా జీవనం కొనసాగిస్తున్న ముదిరాజ్, బెస్త కులస్తులు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కుల వృత్తుల ప్రోత్సాహన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మత్స్యశాఖ ఏడి ఆంజనేయులు శుక్రవారం పేర్కొన్నారు. ముదిగొండ మండలంలోని భాణాపురం, కమలాపురం, గంధసిరి, మల్లన్నపాలెం, మాదాపురం, పమ్మి గ్రామాలకు చెందిన సభ్యులు మత్స్యశాఖలో నూతనంగా నమోదు కోసం అర్హులైన వారికి నైపుణ్యత పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్క సభ్యుడికి మత్స్యశాఖలో సభ్యుడిగా కొనసాగాలంటే అర్హులైన సభ్యునికి విధిగా ఇసురువాల ఈసరడం ఈత కొట్టటం వల అల్లటం, నీటి మీద తెప్పను నడపటం వంటి నైపుణ్యం వచ్చి ఉండాలి. వీటి అన్నింటిలో ఉత్తీర్ణత సాధించిన వారిని మత్స్యశాఖలో సభ్యత్వం ఇవ్వడం జరుగుతుంది. బాణాపురం మత్స్యశాఖ అధ్యక్షులు చింతకాయల రామారావు మాట్లాడుతూ.... బాణాపురం గ్రామం నుండి మత్స్యశాఖలో నూతన సభ్యత్వం కొరకు 41మంది సభ్యులు ధరఖాస్తు చేసుకోగా నైపుణ్యత టెస్టుకులో 41మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. నూతన సభ్యులందరూ మన కుల వృత్తులను కొనసాగించుకునేలా చూసుకోవాలని వారు అన్నారు. ఏడి ఆంజనేయులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు పెద్దపీట వేస్తుందని ఎప్పుడూ లేని విధంగా మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ మత్స్యకారులకు బాటలు వేస్తూ ఆసరాగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందని వారు అన్నారు.

# 10వ తరగతి విద్యార్ధులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ముదిగొండ,మార్చి 31, ప్రభాతవార్త :
మండల కేంద్రమైన ముదిగొండలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ఏప్రిల్ 3న జరగబోయే 10వ తరగతి పరీక్షలు జరుగుతుండటంతో ఆ పరీక్షలు రాసే విద్యార్ధులకు హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ తరుపున విద్యార్ధులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పెన్నులు, ప్యాడ్, స్కేలు, ఇతర చిన్న చిన్న సామాగ్రిని ఫౌండేషన్ చైర్మన్ రాకేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.... విద్యార్ధులు పరీక్ష సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని, సమయపాలన పాటించి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. కష్టపడి చదివే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇంకాపై చదువులకు అవసరమయ్యే సహాయం మా ఫౌండేషన్ విద్యార్ధులకు సహాయంగా నిలుస్తుందని అన్నారు. ఈ




## ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి పునరుద్ధరణ చేయండి: మారిశెట్టి

నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:



నేలకొండపల్లి లోని ఆర్‌టిసి బస్టాండ్‌ను ప్రజల సౌకర్యార్దం తిరిగి పునరుద్దరణ చేసి అందరికి ఉపయోగపడే విధంగా సంభందిత ఆర్‌టిసి అధికారులు చర్యలు చేపట్టే లాగా జిల్లా కలక్టర్ ఆధేశాలు జారీ చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్దానిక పత్రికా విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేలకొండపల్లి ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి పునరుద్దరించాలని అనేక పర్యాయాలు ఆర్‌టిసి అధికారులకు, స్దానిక గ్రామ పంచాయతీ పాలకవర్గంకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆయన చెప్పారు. ఆర్‌టిసి బస్టాండ్ స్దలం లీజుదారుడికే తిరిగి గ్రామ పంచాయతీ పాలకవర్గం వారు రీఅగ్రిమెంట్ చేయడానికి ప్రయత్నాలు చేయడం సరికాదని ఆయన అన్నారు. అటువంటి ప్రయత్నాలను వెంటనే విరమించకోకపోతే ప్రజల ఆగ్రహనికి గురి కావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## విద్యద్వారానే సమాజ ప్రగతి



ముదిగొండ,మార్చి 31, ప్రభాతవార్త :
విద్య ద్వారానే సమాజ ప్రగతి సాద్యమని, దానికోసం విద్యార్ధులు క్రమశిక్షణతో కష్టపడాలని తద్వారా ప్రయోజకులు కావాలని ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీహెచ్ఎస్ మాదాపురం పాఠశాలలోని విద్యార్ధులను శుక్రవారం కోరారు. పరిశ సీతారత్నం ఛారిట్రబుల్ ట్రస్ట్ గత సంవత్సరం నుంచి 6నుండి 10వ తరగతి ప్రథమ, ద్వితీయ స్దానం పొందిన విద్యార్ధులకు జ్ఞాపికలు, 10వ తరగతి విద్యార్ధులకు, నగదు పురస్కారం అందజేయుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీ హరిప్రసాద్ ముక్య అతిథిగా పాల్గొని జ్ఞాపికలు , చెక్కులు అందించారు. అదే విధంగా పరిశ సీతారత్నం చారిట్రబుల్ ట్రస్ట్ వారు 10వ తరగతి పరీక్షలు రాస్తున్న 31మంది విద్యార్దినీ విద్యార్ధులకు అతిథుల చేతుల మీద నుండి పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్‌కుమార్, ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, గ్రామ సర్పంచ్ డేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ పిచ్చయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఎం నర్సింహారావు, విశ్రాంత మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, శేషయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాదరావు, జానకిరాములు, గౌస్, రాంమోహన్‌రావు, శ్రీదేవి, శ్రీనివాసరావు, రమేష్‌కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సెంబర్స్, వంశీ, పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యవతిరాథోడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఏ పీవో



## గవర్నర్ తమిళిసై పర్ణశాల పర్యటన రద్దు

### -గవర్నర్ పర్యటన రద్దు అవ్వడంతో అసంతృప్తితో పర్ణశాల గ్రామస్తులు, భక్తులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసౌందరరాజన్ శుక్రవారం పర్ణశాలలో పర్యటన కార్యక్రమం రద్దు అయ్యింది. భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి పట్టాభిషేకానికి శుక్రవారం హాజరైన గవర్నర్ పట్టాభిషేకం అనంతరం షెడ్యూల్డ్ ప్రకారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని మధ్యాహ్నం 3.45 నిమిషాలకు పర్యటిస్తారని అధికార వర్గాలు తెలిపారు. కానీ కొన్ని అనివార్యకారణాల వల్ల పర్యటన రద్దు అయినట్లు షెడ్యూల్డ్ టైంకు ఉన్నతాధికారులు దుమ్ముగూడెం మండల అధికారులకు సమాచారం అందించారు. గవర్నర్ తమిళిసై పర్ణశాల పర్యటించనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం మండల అదికారులైన ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావులు, గవర్నర్ పర్యటన సందర్భంగా ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిన తరుణంలో గవర్నర్ పర్యటన రద్దు అవ్వడం, కొంత అసంతృప్తినిచ్చింది. అలాగే తొలిసారి పర్ణశాల పుణ్యక్షేత్రానికి రానున్న గవర్నర్‌కు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. దేవాలయం వద్ద స్వాగత ద్వారం వివిధ రకాల పూలతో అలంకరించారు. ధ్వజస్థంభం నుండి స్వామి వారి దర్శనం చేసుకునేంతవరకు ఆలయ ప్రాంగణం అంతా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మరికొన్ని నిమిషాల్లో గవర్నర్ వస్తారని అందరూ భావించిన తరుణంలో గవర్నర్ పర్యటన రద్దు అయ్యిందని సమాచారం అందడంతో ఆలయ సిబ్బంది, భక్తులు అసంతృప్తితో మిగిలిపోయారు. అలాగే పర్ణశాలకు వచ్చే గవర్నర్‌కు స్వాగతం పలికేందుకు పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను చేసుకున్నారు. ఏది ఏమైనా గవర్నర్ పర్యటన ఉంటుందనే దేవాలయ పరిసర ప్రాంతాల్లోని దుకాణా సముదాయాలను అధికారులు ముందు జాగ్రత్తగా తొలగించారు. ఏది ఏమైనా గవర్నర్ పర్ణశాల పర్యటన రద్దు అవ్వడం ఈ ప్రాంత ప్రజలకు కొంత అసంతృప్తిగా మిగిలిపోయింది.
నికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ భద్రాచలం విచ్చేసిన సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఐటీడీఏ పక్కన గల హౌసింగ్ గెస్ట్ హౌస్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఐటీడీఏ కార్యాలయానికి సంబంధించిన గిరిజనులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురిం, ఆశ్రమ పాఠశాల గురుకులాల్లో ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమవుతున్న 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులకు కల్పించిన రవాణా సౌకర్యం, వసతి సౌకర్యాల గురించి ఆమె అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యకతనం చేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడం జిల్లా ఐసిడిఎస్ సంక్షేమ అధికారి వారి సిబ్బంది అలాగే చైల్డన వెల్ఫేర్ శాఖ తమ యొక్క సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా తప్పకుండా మీ యొక్క సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం సిబ్బంది అందరూ మంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల విజయవంతం పట్ల హర్షం

### -జిల్లా కలెక్టర్ అనుదీప్

**భద్రాచలం, ప్రభాతవార్త :**
శ్రీరామనవమి, సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకం మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రాచలంలో రద్దీని తట్టుకోవడానికి అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. భద్రాచలంలో శ్రీ రామనమమి, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకాలకు రెండు రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్ష మందికిపైగా తరలివచ్చి ప్రత్యక్షంగా వేడుకలను తిలకించారు. జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బంది కూడా కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిది. భద్రత, పారిశుధ్యం మరియు ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంతో ప్రశాంత వాతావరణంలో జరిగిందని, దీనిని విజయవంతం చేయడానికి నిర్విరామంగా కృషి చేసిన అన్ని శాఖలకు జిల్లా అధికార యంత్రాంగం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. పంచాయతీ రాజ్, మిషన్‌భగీరథ, ఎన్‌పిడిసిఎల్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పోలీస్, ఎండోమెంట్, ఇతర శాఖల చురుకైన భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని ఎంతో గొపపగా విజయవంతం చేయడంలో కీలక పాత్రం పోషించింది. వేలాదిమంది ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం వల్లనే ఇది సాధ్యపడింది. ఉత్సవాల ప్రాంగణాన్ని క్రమం తప్పకుండా శుభ్రపరచడం, క్రిమి సంహారకం చేయడం, పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భక్తులు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. భక్తుల భద్రత విషయంలో పోలీసు శాఖ ఎక్కడా రాజీ పడకుండా భద్రాచలం నలువైపులా పెద్ద ఎత్తున మోహరించి ఎలాంటి చిన్న సంఘటన చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. గతంలో కంటే చాలా మెరుగ్గా భక్తులకు ఉత్తమమైన అనుభూతిని, సంతృప్తిని అందించడంలో జిల్లా యంత్రాంగం నిబద్ధతతో కృషిచేయడం వల్లనే ఈ కార్యక్రమం విజయవంతం అయింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ విజయం ఒక స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి విచ్చేసి విజయవంతం చేసిన భక్తులందరికీ జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన అన్ని విభాగాలు, సాంఘిక సంస్థలు, అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, సహకరించిన వ్యక్తులు అందరికి జిల్లా కలెక్టర్ అనుదీప్ కృతజ్ఞతలు తెలిపారు.



# నష్టపోయిన పంట వివరాలు సేకరించాలి

### - కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, మార్చి 31 ప్రభాతవార్త:**



జిల్లాలో భారీ వర్షాలు, రాళ్లవాన కారణంగా నష్టపోయిన పంట వివరాలు రైతుల వారీగా సేకరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశం మందిరంలో పంట నష్ట వివరాలు, సేకరణకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, రాళ్ల వానలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని, మన జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం 8313 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల వారీగా పంట నష్టం అంచాలను రూపొందిచాలని ఆదేశించారు. ప్రభుత్వం పట్టాదార్ రైతులతో పాటు కౌలు రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని నిర్ణయించిందని, పంట నష్ట వివరాలు సేకరించే సమయంలో అక్కడ ఎవరైనా రైతులు కౌలు చేస్తున్నారో పరిశీలించాలని, పొలం కౌలుతో ఉన్నట్లయితే రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించాలని సూచించారు. రైతులు వివరాల సేకరణను స్వయంగా వ్యవసాయ విస్తరణ అధికారులే చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 31 ప్రభాతవార్త:**
మహిళలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్య మహిళలకు సంబంధించి చేపడుతున్న సేవలపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య మహిళ కేసులు పెరగాలని, ఈ దిశగా మహిళలకు అవగామన కల్పించాలని అన్నారు. కేసుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో నమోదు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రెఫరల్ కేసుల సంఖ్య పెరగాలన్నారు. మోమో థెపీ కేసులు రోజుకు కనీసం 50 చేపట్టాలని, 35 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధ స్క్రీనింగ్ చేయాలని, ఈ దిశగా మహిళలకు బ్రెస్ట్‌క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు. రెఫరల్ కేసులను 102లో తీసుకొని, రావాలని, ఆరోగ్య మహిళ కేంద్ర స్టాఫ్ నర్సులు, సిబ్బంది అటువంటి కేసులను ఫాలోప్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ బి. మాలతి, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.